
## రంజీ క్రికెట్ క్రీడాకారుడికి సన్మానం



రంజీ క్రికెట్‌కి ఎంపికైన క్రీడాకారుడిని సన్మానిస్తున్న దృశ్యం

**సంగారెడ్డి, నవంబర్ 9, ప్రభాతవార్త:** జాతీయ స్థాయి రంజీ క్రికెట్ పోటీలకు ఎంపికైన గడ్డపోతారం పంచాయితీ పరిధిలోని కిష్టాయపల్లి గ్రామానికి చెందిన బశెట్టి గారి విక్రమ్‌ను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. రంజీ క్రికెట్‌కు ఎంపిక కావడంతో గ్రామం పేరు మారుమ్రోగుందని గ్రామస్థులు క్రీడాకా రుడిని త్ర్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పులిగిల్ల ప్రకాశం చారీ అధ్వర్యంలో పంచాయితీ బాధ్యులు క్రీడాకారుడిని ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు కార్తీక్, సత్యనారాయణ, సత్యం, వేణు గోపాల్, రాములు, దేవయ్య, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## టిఆర్ఎస్ పార్టీకి మాజీ ఎంపిపి రాజీనామా

### రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కేటిఆర్‌కు రాజీనామా లేఖ

**నర్సాపూర్, నవంబర్ 9,ప్రభాతవార్త:** నర్సాపూర్ పట్టణానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి, మాజీ నర్సాపూర్ సర్పంచ్ హనుమంత్ వెంకట రమణారావు టిఆర్ఎస్ పార్టీకి. ప్రాథమిక సభ్యత్వానికి బుదవారం రాజీనామా సమర్పిం చారు. ఈమేరకు రాష్ట్ర ఐటి శాఖ మంత్రి. టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కెటి రామారావుకు లేఖ రాసి మెయిల్ ద్వార పంపిం చారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ కష్టపడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంను ఎందుకు తెచ్చుకున్నామా అనే భావన కలుగుతుందన్నారు టిఆర్ఎస్ పార్టీలో కష్టపడి న్యాయంగా పని చేసిన నాలాంటి నాయకులకు, కార్యకర్తలకు న్యాయం జరుగడం లేదన్నారు, ఎంతో బాధతో టిఆర్ఎస్ పార్టీకి రాజినామా చేస్తున్నట్లు తెలిపారు. కాగా గురువారం టి టిడిపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ సమక్షంలో టిడిపి పార్టీలో చేరనున్నారు.



గణేష్‌గడ్డ వినాయకుడి దేవాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శరత్

## దేవాలయానికి మిషన్ భగీరథ నీటికి సక్రమంగా సరఫరా చేయాలి : కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 9, ప్రభాతవార్త:** గణేష్‌గడ్డ వినాయకుడి దేవాలయానికి మిషన్ భగీరథ నీటి సరఫరా క్రమం తప్పకుండా జరగాలి జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. జిల్లా మంత్రి హరీష్ రావు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బుధవారం రుద్రారం గణేష్ గడ్డ వినాయకుడి దేవాలయాన్ని సందర్శించి మిషన్ భగీరథ నీటి సరఫరాను పరిశీలించారు. దేవాలయ ప్రధాన పూజారిని త్రాగునీటి విషయమై విచారించగా దేవాలయానికి మిషన్ భగీరథ ద్వారా మంచినీటి సరఫరా జరుగుతున్నట్లు, ఏలాంటి అంతరాయం లేకుండా నీటి సరఫరా అవుతుందని పూజారి కలెక్టర్ కు తెలిపారు. దేవాలయ ప్రాంగణం, పరిసరాలను కలెక్టర్ పరిశీలించారు. గణేష్ దేవాలయానికి వచ్చే భక్తులకు త్రాగునీటి విషయమై ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, నీటి సరఫరా విషయమై ఏవేని గ్యాప్స్ ఉన్నట్లయితే సరిచేసుకోవాలని మిషన్ భగీరథ డీఈ, ఏఈ లకు కలెక్టర్ ఆదేశించారు.

## అభివృద్ధి పనులు వేగవంతంగా చేయాలి

### కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి



అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ వెన్నవరం సింధుఆదర్శ్‌రెడ్డి

**సంగారెడ్డి, నవంబర్ 9, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్ఐజి కాలనీలో వార్డు కార్యలయంలో డివిజన్‌లో జరుగుతున్న అభివృద్ధి పను లపై ఇంజనీరింగ్ అధికారులతో భారతీనగర్ కార్పొరేటర్ వెన్నవరం సింధు ఆదర్శ్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. బుధవారం అధికారులతో కార్పొ రేటర్ పలు అభివృద్ధి పనులపై చర్చిస్తూ రైతు బజార్‌లో అధిక నిధులు, ఎల్ఐజి కాలనీలో మిగిలిన సిసి రోడ్లు, రామాలయం నుంచి మెయిన్ రోడ్ వరకు వాటర్ డ్రైన్ పనులు త్వరలో మంజూరు చేసి టెండర్ ప్రాసెస్ పూర్తి చేయాలని సూచించారు. ఓల్డ్ ఎంఐజి కాలనీలో త్వరలో రోడ్డు పనులు మొదలు పెట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మ్యాక్ సొసైటీ, ఎల్ఐజి కాలనీ సొసైటీ డైరెక్టర్లు ఇచ్చిన డ్రైనేజ్ ఫిర్యాదులను, డివిజన్‌లో గల మిగత మంజూరైన పనులను కాంట్రాక్టర్‌తో మాట్లాడి త్వరలో ప్రారంభించాలని ఆమె కోరారు. డివిజన్‌లో ఏలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ పీర్ సింగ్, ఏఈ చంద్రశేఖర్, శ్రావణ్, ఎల్ఐజి కాలనీ అధ్యక్షులు యాదగిరిరెడ్డి, మ్యాక్ సొసైటీ అధ్యక్షులు పాపయ్య, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ జెండాను అవమానపరిచిన వారిని వెంటనే అరెస్టు చేయాలి : కెవిపిఎస్



సమావేశంలో మాట్లాడుతున్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 9, ప్రభాతవార్త:** కంగ్టి మండలం ఎన్కేమూరి గ్రామంలో అక్టోబర్ 5వ తేదీన గ్రామంలోని కొంతమంది అగ్రకుల పెత్తందారులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ ఫోటోతో ఉన్న జెండాను అవమానించి వాళ్లను వెంటనే అరెస్టు చేయాలని దళితులపైన పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని కుల వివక్ష వ్యతరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. బుధవారం నాడు సంగారెడ్డిలో కెవిపిఎస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు పి అశోక్ మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ జెండాను అవమానించిన అగ్రకుల పెత్తందారులను వెంటనే అరెసనడట చేయాలని అన్నారు. అగ్రకుల పెత్తందార్లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసిన పోలీసుల విచారణ పేరుతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఘన జరిగి నెల రోజులు దాటినా పెత్తందారులను ఇప్పటి వరకు అరెస్టు చేయకపోవడం దారుణమని అన్నారు. అంబేడ్కర్ జెండాను తొలగించి జెండాను కిందవేసి అవమానిస్తున్నప్పుడు అక్కడున్న దళితులు ఎందుకు ఇలా చేస్తున్నారని, పెత్తందారులను ప్రశ్నించినందుకు 8 మంది దళితులపై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమని అన్నారు. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగం దేశంలోని ప్రతి ఒక్కరికి వర్తిస్తుందని అన్నారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన హక్కులతో అందరూ బాగుపడ్డ వాల్లే అన్నారు. దళితుల మీద పెట్టిన అక్రమ కేసులు వెంటనే ఎత్తివేయాలని అగ్రకుల పెత్తందారులను వెంటనే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులు ప్రభాకర్, కుమార్, దాసు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ల ద్వారా వచ్చే ధాన్యం బస్తాలను తీసుకోవాలి

### టీఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి పుర్రె ప్రభాకర్ రైస్‌మిల్లుల యజమానులకు సూచన

**కొల్చారం, నవంబర్9 ప్రభాతవార్త:** లారీల కొరత ఉన్నందున ట్రాక్టర్ల ద్వారా రైస్‌మిల్లులకు వచ్చే వరి ధాన్యం బస్తాలను రైస్‌మిల్లుల యజమానులు తీసుకోవాలని టీఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి పుర్రె ప్రభాకర్ అన్నారు. బుధవారం కొల్చారం మండలం రంగంపేటలో సంగాయిపేట, రంగాయిపేట గ్రామాలకు చెందిన రైతులు నిర్వహించిన ధర్నాలో పాల్గొన్నారు. రంగంపేట గ్రామంలో మెదక్-సంగారెడ్డి ప్రధాన రహదారిపై వరి ధాన్యం తీసుకోవాలని కోరుతూ రైతులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ట్రాఫిక్ ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. రంగంపేటలో రైతులకు మద్ధతుగా టీఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి ప్రభాకర్ ధర్నాలో పాల్గొని రైతులకు సంఘీభావం తెలిపారు. ఘటనాస్థలికి కొల్చారం ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్, ఆర్ఐ శ్రీహరి, డిప్యూటీ తహశీల్దార్ కిషోర్‌లు చేరుకొని రైతులకు నచ్చజెప్పి ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం రైతులు ధర్నా విరమింపజేశారు. ఈ సందర్భంగా పుర్రె ప్రభాకర్ మాట్లాడుతూ వరి ధాన్యం తూకం వేసి రోజులు గడుస్తున్నా లారీలు సరైన సమయానికి రావడం లేదని, రైతులు ట్రాక్టర్ల ద్వారా రైస్‌మిల్లులకు తీసుకొచ్చే ధాన్యాన్ని అన్‌లోడ్ చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

#### కొల్చారంలో...

కొల్చారం మండల కేంద్రంలో మెదక్-హైరాబాద్ రహదారిపై వరిగుంతం గ్రామానికి చెందిన రైతులు తమ ధాన్యం రైస్‌మిల్లుల యాజమాన్యం తీసుకోవడం లేదని బుధవారం రోడ్డుపై రైతులు ధర్నా నిర్వహించారు. ధర్నా చేస్తున్న రైతుల వద్దకు పోలీసులు వచ్చి నచ్చజెప్పి ధర్నా విరమింపజేశారు. ఘటనాస్థలికి కొల్చారం ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్ చేరుకొని రైతులకు నచ్చజెప్పి ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వరిగుంతం గ్రామానికి చెందిన రైతుల ధాన్యాన్ని రైస్‌మిల్లుల యజమానులు తీసుకోవాలని, సమస్య పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామ్నారు. ఈ కార్యక్రమంలో వరిగుంతం గ్రామ రైతులు తదితరులు ఉన్నారు.



రోడ్డుపై ధర్నా చేస్తున్న రైతులు



ఉచిత శిక్షణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

## ఉచిత శిక్షణ కేంద్రాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** ఎల్ అండ్ టి స్కిల్ డెవలఫ్‌మెంట్ సెంటర్ ద్వారా జిల్లాలోని నిరుద్యోగ యువత నైపుణ్య శిక్షణ పొందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అధికారులను అదేశించారు. పట్టణంలోని నర్సాపూర్ కెసిఅర్ నగర్ ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేసిన ఎల్ అండ్ టి స్కిల్ డెవలఫ్‌మెంట్ సెంటర్‌ను జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వృత్తి నైపుణ్యం లేని నిరుద్యోగ యువతకు వృత్తి నైపుణ్యం పెంచుకొని మార్కెట్‌లో డిమాండ్ గల ఎలక్ట్రిషన్, ప్లంబింగ్, కార్పెంటర్, సెంట్రింగ్, బార్ బెండింగ్, వృత్తులలోకి వెళ్లేందుకు ఎల్ అండ్ టి శిక్షణ చాలా ముఖ్యమైనదని తెలిపారు. ఈ శిక్షణ ద్వారా జిల్లాలోని వృత్తి నైపుణ్యం లేని నిరుద్యోగ యువత వృత్తి నైపుణ్యత శిక్షణ పొంది జీవితంలో స్థిరపడేలా అధికారలు చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తు చేసుకున్న 49 మంది నిరుదో ్యగులకు ఈనెల 10 నుంచి ఎలక్ట్రిషన్, ప్లంబింగ్‌లలో శిక్షణ ఇవ్వాలన్నారు. అయా అంశాలలో మూడు నెలల పాటు ఉచితంగా శిక్షణ ఇవ్వడంతో పాటు ఉచిత భోజన వసలి కల్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి గోపాల్‌రావు, శిక్షణ ప్రతినిధులు బాలము రళి, కౌన్సిలర్ నాయిని చంద్రం తదితరులు పాల్గొన్నారు.

### ఆయిల్‌ఫామ్ పంటను సాగు చేయడానికి

## రైతులు ముందుకు రావాలి

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

**నంగునూర్, నవంబర్ 9, ప్రభాతవార్త :** ఆయిల్‌ఫామ్ పంట సాగు చేయడానికి రైతులు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ సూచించారు. మండల పరిధిలోని నర్మెట గ్రామంలో రైతు వేదికలో బుధవారం అయిల్‌ఫామ్ ఫెడ్ అధ ్వర్యంలో ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అయిల్‌ఫామ్ తోటల పెంపకంపై రైతులకు ఉన్న అపోహలను విని ఉద్యాన, అయిల్ ఫెడ్ అధికారులతో సందేహాలను నివృత్తి చేయించి అనంతరం అయన మాట్లాడారు. జిల్లాలోని రైతులు ప్రత్యామ్నాయ పంటల ద్వారా తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలికంగా అధిక అధాయాన్ని పొందేందుకు సిఎం కెసిఅర్, మంత్రి హరీష్‌రావు జిల్లాలో అయిల్ ఫామ్ తోటల పెంపకానికి పిలుపునిచ్చారని తెలిపారు. అయిల్‌ఫామ్ పంట సాగు ద్వారా ఎలాంటి నష్టం లేదని లాభదాయక పంట అన్నారు. ఒక్కసారి అయిల్‌ఫామ్ మొక్కలను నాటితే మూడు యేండ్ల తర్వాత 30 యేండ్ల వరకు ప్రభుత్వ ఉద్యోగికి జీతం వచ్చినట్లే నెలకు రెండు సార్లు అదాయం వస్తుందన్నారు. ఒక ఎకరాకి యేడాదికి ఒక లక్షా 50 వేల పైనే అదాయం వస్తుందన్నారు. అయిల్‌ఫామ్ సాగు చేసే రైతులకు ఉచితంగా మొక్కలు, డ్రిప్, స్ప్రింక్లర్లు అందిస్తుందన్నారు. నర్మెటలో 360 ఎకరాల్లో 300 కోట్లతో అయిల్‌ఫామ్ ఫ్యాక్టరీ నిర్మాణం పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా ఉద్యాన అధికారి రామలక్ష్మీ, మార్క్‌ఫెడ్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్, వ్యవసాయశాఖ అధకారులు, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ధ్యేయంగా సర్కారు ముందుకు..

### జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**చిన్నకోడూరు, నవంబర్ 9, ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ధ్యేయంగా టిఅర్ఎస్ సర్కారు ముందుకు సాగుతుందని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, ఎంపిపి కూర మాణిక్యరెడ్డిలు అన్నారు. మండల పరిధిలోని చంద్లాపూర్, చిన్నకోడూరు, సికిం ద్లాపూర్, ఇబ్రహీంనగర్ తదితర గ్రామాల్లో బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి ధాన్యం ఏ గ్రేడ్ రూ.2060, బి గ్రేడ్ రూ.2040 ప్రభుత్వం మద్ ్దతు ధర చెల్లిస్తుందన్నారు. రైతులు పండించిన చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. దళారులకు ధాన్యం అమ్మి రైతులు మోసపోవొద్దన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వడ్లు తెచ్చే సమయంలో అరబెట్టి తీసుకురావాలన్నారు. రైతులు మార్కెట్‌కు ధాన్యం తీసుకవచ్చే సమయంలో పట్టాదారు పాసుపుస్తకం, అధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ తీసుకరావాలన్నారు. కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు కీసర పాపయ ్య, బొడిగే సదానందం, ములకల కనకరాజు, ఉమేష్‌చంద్ర, ఇట్టబోయిన శ్రీనివాస్, కాముని శ్రీనివాస్, శ్రీనివాస్, చంద్రకళ రవిగౌడ్, దుర్గారెడ్డి, పానుగంటి శారదరమేష్, శ్రీకాంత్, నముండ్ల రామచంద్రం, బంద పోచయ్య, మహిపాల్, మొసర్ల జయవర్ధన్‌రెడ్డి, బాలయ్య, నెమలి సుభాష్, మందపల్లి జ్యోతి చంద్రం, లావణ్య, కొండం రవీందర్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, లింగం పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో డాక్టర్ గాయత్రిదేవి



నారాయణఖేడ్‌లోని ఆసుపత్రి పనులను పరిశీలిస్తున్న వైద్యాధికారి దృశ్యం

## ఆసుపత్రులను పరిశీలించిన డీఎంఅండ్‌హెచ్‌ఓ

**సంగారెడ్డి, నవంబర్ 9, ప్రభాతవార్త:** కంగ్టి మండలలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిఎంహెచ్‌వో డాక్టర్ గాయత్రిదేవి బుధవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా సిబ్బందులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో గతనెలలో 62 ప్రసవాలు జరిగాయని, సిబ్బందికి అభినందనాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ 18, 19వ తేదీలలో ఎన్‌కాస్‌టీం కార్యక్రమం నిర్వహించనున్నారని, ఈ కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రిని చక్కదిద్దుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సంగారెడ్డి జిల్లాకు రెండవ ర్యాంకు రావడం అభినందనీయమని ఆమె అన్నారు. ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రసవించిన బాలింతను అదేరోజు పంపించడం ఎందుకని, ప్రసవించిన బాలింతలకు, తనతో వచ్చిన అటెండర్‌కు భోజన సౌకర్యం కల్పించడం లేదని, అలాగే రాత్రి సమయంలో ఆసుపత్రిలో త్రాగే నీరు లేదని, మరుగుదొడ్లు పాడైపోయాయని, రక్తపరీక్షలు ఆసుపత్రిలో నిర్వహించ కుండా బయటకు పంపిస్తున్నారని ఆమె దృష్టికి విలేకరులు తీసుకొచ్చారు. ఈ సమస్యలపై సానుకులంగా స్పందించి గాయత్రిదేవి మాట్లాడుతూ వారం రోజుల్లో అన్ని వసతులు కల్పిస్తామని,ఎక్కడ పొరపాట్లు జరగకుండా చూస్తామని, ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్‌వో డాక్టర్ గాయత్రిదేవి తోపాటు డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ మనోహర్‌రెడ్డి, డాక్టర్ నర్సింగ్ చౌహన్, ఫార్మసిస్ట్ లక్ష్మణ్, హెల్త్ అసిస్టెట్ నారాయణరెడ్డి, చంద్రబాబు, భాస్కర్, స్టాఫ్ నర్సులు విజయలక్ష్మి, సంగీత, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

#### నారాయణఖేడ్‌లో..

**సంగారెడ్డి, నవంబర్ 9 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంలో నూత నంగా ఏర్పాటు చేయనున్న బస్తీ దవాఖాన భవన పనులను సంగారెడ్డి జిల్లా వైద్యాధికారి గాయత్రీదేవి పరిశీలించారు. బుధవారం డీఎంఅండ్‌హెచ్‌ఓ గాయాత్రీదేవి నారాయణఖేడ్‌లోని బస్తాదవఖాన ఆసుపత్రిలో పనులు పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఆసుపత్రి పనులు ఏ విధంగా జరుగుతున్నాయోనని ఆమె పరిశీలించారు. ఆసుపత్రి పనులు తొందరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఆసుపత్రిలో ఒక డాక్టరు, ఇతర సిబ్బంది ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు అందుబాటులో ఉంటారని ఆమె తెలిపారు. ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించే సదుపాయం ప్రభుత్వం కల్పించిందని అన్నారు. జిల్లాలో మొత్తం 19 బస్తీ దవఖానాలు ఏర్పాటయ్యాయని ఈ ఆసుపత్రికి శనివారం సెలవు ఉంటుందని ఆమె అన్నారు. ఆసుపత్రి మరమ్మతుల కొరకు ప్రభుత్వం రూ.13 లక్షలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టరు రాజేశ్వర్ నారాయణఖేడ్ ఇంఛార్జి , రవీందర్‌రెడ్డి ఈఈ, హెల్త్ అసిస్టెంట్లు జట్ల భాస్కర్, గోపినాథ్ రాథోడ్, మిథున్ ఎఈ, తదతర సిబ్బంది పాల్గొన్నారు.

## ముసాయిదా ఓటర్ జాబితాను అన్ని పోలిగ్ కేంద్రాల్లో ప్రదర్శణ : కలెక్టర్

**సంగారెడ్డి బ్యూరో, నవంబర్ 9, ప్రభాతవార్త:** ముసాయిదా ఓటర్ జాబితాను జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో బుధవారం (9వ తేదీన) ప్రదర్శంచినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ పేర్కొన్నారు. ఆయా ఓటర్ జాబితాలను పరిశీలించి మార్పులు చేర్పులు అభ్యంతరాలు ఉన్నట్లయితే తెలియజేయాలని సూచించారు. అభ్యంతరాలు, క్లైయిమ్స్ డిసెంబర్ 9 లోగా చేసుకోవాలన్నారు. తుది ఓటరు జాబితా జనవరి 5, 2023 న ప్రచురితమవుతుందన్నారు. ఓటర్ నమోదుకు, ఓటరు జాబితా సరిచూసుకునుటకు ఈనెల 26, 27 డిసెంబర్ 10, 11వ తేదీలలో ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా తేదీలలో బూత్ లెవెల్ అధికారులు ఉదయం 10 గంటలోగా పోలింగ్ స్టేషన్‌లో ఉంటారని తెలిపారు. జనవరి 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. డిసెంబర్ 26 లోగా అభ్యంతరాలను, ఓటరు క్లైయిమ్స్‌ను పూర్తిస్థాయిలో పరిష్కరించి, జనవరి 5, 2023న తుది ఓటరు జాబితా రూపొందిస్తారని తెలిపారు. ఖేడ్ నియోజకవర్గంలో 296 పోలింగ్ స్టేషన్లు ఉండగా మొత్తం 2,02,473 మంది ఓటర్లు ఉన్నారని, అందోల్ నియోజకవర్గంలో 308 పోలింగ్ కేంద్రాలు, 2,23,043 మంది ఓటర్లు, జహీరాబాద్ నియోజకవర్గంలో 313 పోలింగ్ కేంద్రాలు, 2,36,707 మంది ఓటర్లు, సంగారెడ్డి నియోజకవర్గంలో 280 పోలింగ్ స్టేషన్లు 2,12,639 మంది ఓటర్లు, పటాన్‌చెరు నియోజకర్గంలో 363 పోలింగ్ కేంద్రాలు 3,21,021 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో మొత్తం 1560 పోలింగ్ కేంద్రాలు, 11,95,883 మంది ఓటర్లు ఉన్నారు. అందులో పురుషులు 6,05,871 మంది కాగా, మహిళలు 5,89,.977 మంది, ఇతరులు 35 మంది ఉన్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 365 మంది సర్వీస్ ఓటర్లు ఉన్నారని, అందులో నియోజకవర్గం వారీగా నారాయణఖేడ్ 68 మంది, ఆందోల్‌లో 48, జహీరాబాద్ 106, సంగారెడ్డి 69, పటాన్‌చెరులో 74 మంది ఉన్నారని పేర్కొన్నారు. ప్రజలు నవంబర్, డిసెంబర్ మాసంలో నిర్వహించే ప్రత్యేక, శిబిరాలను వినియోగించుకొని అర్హులైన వారు ఓటరుగా నమోదు కావాలని కలెక్టర్ సూచించారు.

## రైతులకు అండగా సిఎం కెసిఆర్ : ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్

**జగదేవ్‌పూర్, నవంబర్ 9 (ప్రభాతవార్త):** తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని విధాలా అండగా నిలుస్తున్నారని ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఇటిక్యాల, చాట్లపల్లి, పీర్లపల్లి, తీగుల్‌నర్సాపూర్ గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలుకేంద్రాలను స్థానిక సర్పంచ్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర అందిస్తూ చివరి గింజ వరకు ధాన్యం కొనుగోలుకేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. సిఎం కెసిఆర్ గజ్వేల్ నియోజకవర్గంలో దాదాపు వందకు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులు పండించిన పంటను కొనుగోలు చేస్తూ రైతులకు భరోసాగా నిలుస్తున్నారని అన్నారు.

#### బిజెపి ప్రభుత్వం రైతుల నడ్డి విరుస్తుంది

ప్రధానమంత్రి నరేంద్రమోడి రైతు వ్యతిరేక విధానాలతో రైతుల నడ్డి విరుస్తున్నారని, రాష్ట్రంలోని రైతుల బోరుబావుల వద్ద మీటర్లు బిగించి తెలంగాణ రైతుల నడ్డి విరిచేవిధంగా బిజెపి విధానాలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగవద్దని ప్రతి గ్రామానికి కొనుగోలుకేంద్రాలను ఏర్పాటుచేస్తూ మద్దతుధర కల్పిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం మాత్రం ఎఫ్‌సిఐ ద్వారా ధాన్యం కొనుగోలు చేయాల్సిందిపోయి రైతుల నడ్డి విరిచేవిధంగా కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు.ఎంపిపి బాలేషంగౌడ్, జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు మాసూరి కావ్యదర్గయ్య, కొండపోచమ్మ ఆలయ చైర్మన్ జంబుల శ్రీని వాస్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు బట్టు సుధాకర్‌రెడ్డి, గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ ఎక్బాల్, మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసిలు కవితశ్రీనివాస్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు రావికంటి చంద్రశేఖర్, యాద వరెడ్డి, గర్నెపల్లి రజిత రమేష్, నాచారం ఆలయ డైరెక్టర్ బుద్ద నాగరాజు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్‌లు



చెరువులో చేప పిల్లలను వేస్తున్న ఎంపీపీ, మత్స్యకార అధికారులు

## మత్స్యకారులకు ప్రభుత్వం పెద్దపీట : ఎంపిపి

**నిజాంపేట, నవంబర్ 9, ప్రభాతవార్త :** సిఎం కేసీఆర్ మత్స్యకారులకు పెద్దపీట వేస్తున్నారని ఎంపీపీ దేశెట్టి సిద్దరాములు అన్నారు. మండల పరిధి లోని చల్మెడ గ్రామంలోని సోమయ్య, బ్రాహ్మణ చెరువులలో బుధవారం ఒక లక్ష 70 వేల చేపపిల్లలను ఎంపిపి దేశెట్టి సిద్దరాములు, జిల్లా మత్స్య శాఖ అధికారి డాక్టర్ రజిని విడుదల చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ చేప పిల్లల పెంపకం ద్వారా మత్స్యకారులు ఆర్థికంగా అభి వృద్ది చెందాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్శింహారెడ్డి, ఎంపీటీసీ బాల్‌రెడ్డి, ఉపసర్పంచ్ తుమ్మల రమేష్, గ్రామ సెక్రెటరి వెంకట నరసింహా రెడ్డి, ఆలయ కమిటీ ఛైర్మెన్ ఆకుల మహేష్, మత్స్యశాఖ ఫీల్డ్‌మెన్ భరత్, గంగపుత్ర సంఘ సభ్యులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## 25వ రోజుకు చేరిన నిరసనదీక్షలు



దీక్ష చేస్తున్న నిరుద్యోగ యువకులు

**కొల్చారం, నవంబర్ 9 ప్రభాతవార్త:** స్థానికంగా ఉన్న ఐఎంఎల్ డిపోలో హమాలి పని మా హక్కు అని, హైకోర్టును ఆశ్రయించి న్యాయ పోరాటానికైనా సిద్ధమని కొల్చారం మండలం చిన్నఘనపూర్ ఐఎంఎల్ డిపో ఉద్యమ జేఏసీ నేతలు పుల్లబోయిన మల్లేష్, సోమ నర్సింలు, లక్ష్మీ నారాయణగౌడ్ అన్నారు. బుధవారం చిన్నఘనపూర్ ఐఎంఎల్ డిపో ఎదుట జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు 25వ రోజుకు చేరుకు న్నాయి. ఈ సందర్బంగా జేఏసీ నేతలు పుల్లబోయిన మల్లేష్, సోమ నర్సింలు, లక్ష్మీనారాయణగౌడ్ మాట్లాడుతూ 25 రోజుల నుండి దీక్ష చేస్తున్నా అధికారుల్లో చలనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హామీతో నిరసనను శాంతియుతంగా చేస్తున్నామన్నారు. ఐఎంఎల్ డిపోలో హమాలి పని మా స్థానికుల హక్కు అని, ఐఎంఎల్ డిపోలో ఉపాధి కోసం న్యాయం పోరాటం చేసి హైకోర్టును ఆశ్రయిస్తామని నేతలు స్పష్టం చేశారు.

## పిహెచ్‌సిని సందర్శించిన డీఎంహెచ్‌వో

**వెల్దుర్తి, నవంబర్ 9 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డీఎంహెచ్‌వో విజయనిర్మల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ వైద్యులు సమయ పాలన పాటించకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆసు పత్రిలోని రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యుడు రావడం లేదని ఫిర్యాదులు వస్తున్నాయని, వైద్యులు సమయపాలన పాటించాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే ముందుగా అనుమతి తీసుకుని వెళ్లాలన్నారు.లేనిపక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## క్రషర్ మిషన్ ఏర్పాటుకు అనుమతులు ఇవ్వొద్దు

### టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి



మాట్లాడుతున్న టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి

**కొల్చారం, నవంబర్ 9 ప్రభాతవార్త:** కొల్చారం మండలం కుకునూర్ గ్రామ పరిధిలోగల 580 సర్వే నెంబర్‌లోని గుడిబండపై అక్రమంగా క్రషర్ మిషన్ ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని, గతంలోనే అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందదని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జి సింగాయిపల్లి గోపిలు అన్నారు. బుధవారం వెల్దుర్తిలోని పోలీస్ స్టేషన్‌లో వారు మాట్లా డుతూ అక్రమ క్రషర్ మిషన్ ఏర్పాటును గ్రామస్థులు అడ్డుకోవడంతో కొంత మందిపై పోలీస్ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. అక్రమ కంకర క్రషర్ మిషన్ ఏర్పాటుకు అడ్డు తగిలిన గ్రామస్థులను వేధిస్తున్నారని, ఇలాంటి వేధింపులకు ఎవరూ భయ పడాల్సిన అవసరం లేదన్నారు. తాము కూడా కలెక్టర్, ఎస్పీలను కలిసి ఫిర్యాదు చేస్తామని, గ్రామస్థులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఆర్‌డివో భీమయ్య

**మెదక్, నవంబర్ 9, ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గ్రామీణ అభివృద్ధి అధికారి భీమయ్య, డిపిఎం మోహన్ తెలిపారు. బుధవారం చిన్నశంకరంపేట మండలం వెంకట్‌రావుపల్లిలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. రైతులు దళారు లను నమ్మవద్దన్నారు. ఆయన వెంట సీసీ యశోద తదితరులున్నారు.

## 14న దివ్యాంగ విద్యార్థుల గుర్తింపుకు ప్రత్యేక శిబిరం : ఎంఇవో నీలకంఠం

**కొల్చారం, నవంబర్ 9 ప్రభాతవార్త:** నవంబర్ 14వ తేదీన మెదక్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో దివ్యాంగ విద్యార్థుల గుర్తింపు, నిర్ధా రణ కోసం ప్రత్యేకంగా శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ శిబిరంలో వైద్యులు దివ్యాంగ బాలలను పరీక్షించి ఉపకరణాలు అవసర మయ్యే వారిని గుర్తిస్తారని మండల విద్యాధికారి నీలకంఠం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. శిబిరానికి హాజరయ్యే దివ్యాంగ బాలలు ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, ఆదాయ ధృవీకరణ పత్రం/రేషన్ కార్డు జిరాక్స్ కాపీ, ఆదాయ ధృవపత్రం కానీ రేషన్ కార్డు కానీ లేనివారు ఎవరైనా గెజిటెడ్ అధికారితో ఆదాయ ధృవపత్రం పొంది తీసుకురావచ్చున్నారు. సదరం సర్టి ఫికెట్ (వైకల్యం 40 శాతం కన్నా ఎక్కువగా ఉండాలి, సదరం సర్టిఫికెట్ లేని వారు ప్రభుత్వం వైద్యుని దగ్గర సర్టిఫికేట్ పొంది దానిపై మండల విద్యాధికారి/ప్రధానోపాధ్యాయులద్వారా ధృవీకరించి తీసుకురావాలన్నారు. రెండు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు (వైకల్యం ఫోటోలో కనిపించే విధంగా ఉండాలన్నారు. 0-18 సం॥ వయస్సు గల దివ్యాంగులు అర్హులనఇ తెలిపారు. మండల ప్రధానోపాధ్యాయులు మండలంలోని అర్హులైన దివ్యాంగ బాలలు అందరూ ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకునేలా మార్గనిర్దేశనం చేసి, దివ్యాంగులైన విద్యార్థులను ఈ శిబిరానికి హాజరయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



హల్దీ ప్రాజెక్టులో రొయ్య పిల్లలు, చేప పిల్లలను వదులుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మత్స్యశాఖ డీడీ సుజాత, ఏడీ రజిని

**వెల్దుర్తి, నవంబర్ 9 ప్రభాతవార్త:** మత్స్యకారులు, గంగపుత్రుల అభ్యున్నతికి ప్రభు త్వం కృషి చేస్తుందని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలు ముల మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం మాసాయి పేట మండలంలోని హకీంపేట పరిధిలో గల హల్దీ ప్రాజెక్టులో 4 లక్షల 53 వేల చేపపిల్లలు, 2 లక్షల 23 వేల రొయ్య పిల్లలను ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మత్స్యశాఖ డిప్యూటీ డైరెక్టర్ సుజాత, ఏడీ రజిని వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ మత్స్యకారులు, గంగపుత్రుల ఆర్థికా భివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను, రొయ్యపిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. వీటిని ప్రాజెక్టులు, చెరువుల్లో పెంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి ఉద్దేశంతో ఉచితంగా చేప పిల్లలను, రొయ్యపిల్లలను పంపిణీ చేస్తుందన్నారు. మత్స్యకారులు వీటిని పెంచుకొని మార్కెటింగ్‌లో అవగాహన పొందాలని, మంచి మార్కెటింగ్ చేసు కుంటూ ఆర్థికంగా అభివృద్ది చెందాలన్నారు. కాళే శ్వరం నీళ్లు రావడంతో మరింత మత్స్య సంపద పెరుగుతుందన్నారు. అనంతరం మత్స్యశాఖ డీడీ సుజాత మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 25 వేల చెరువులు, రిజర్వాయర్లు ఉన్నాయని, వీటిలో 80 కోట్ల చేప పిల్లలను వదలాలని లక్ష్యం ఉండగా ఇప్పటి వరకు 70 శాతం పంపిణీ చేయడం జరిగిం దన్నారు. మత్స్యకారులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకొని లబ్ది పొందాలన్నారు. ఏడీ రజిని మాట్లాడుతూ ఈ ప్రాజెక్టుపై 10 గ్రామాల మత్స్య కారులు, గంగపుత్రులు జీవనోపాధి పొందుతారని, రొయ్య పిల్లలు, చేప పిల్లలను పెంచి ఆర్థికంగా అభి వృద్ధి చెందాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప నరేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, మాసాయిపేట సర్పంచి మధుసూదన్‌రెడ్డి, స్థానిక తహశీల్దార్ మాలతి, శివ్వంపేట ఎంపీపీ హరికృష్ణ, ఎంపీటీసీ సోని శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## ఐరన్ ఫ్యాక్టరీని వెంటనే ముసువేయాలి

**పరిగి నవంబర్ 9,ప్రభాతవార్త :**

ఐరన్ ఫ్యాక్టరీ కాలుష్యంతో పంటలు నష్టపోతున్నాయని వెంటనే ఫ్యాక్టరీ ని ముసువేయాలని రైతులు డిమాండ్ చేశారు.బుధవారం పరిగి మండల పరిధిలోని రఘువపూర్ గ్రామ పరిసరాల్లో ఉన్న ఐరన్ ఫ్యాక్టరీ ముందు రైతులు ధర్నా చేపట్టారు.ఈ సందర్బంగా పలువురు రైతులు మాట్లాడు తూ....ఐరన్ ఫ్యాక్టరీ కాలుష్యంతో పంటలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.నష్టపోయిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాల ని డిమాండ్ చేశారు.లేనిచో ధర్నాను రాబోయే రోజుల్లో ఉధృతం చేస్తామ ని హెచ్చరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జగన్, రైతులుపాల్గొన్నారు.

## పిఈటి కుటుంబానికి ఆర్థిక సహాయం

**బషీరాబాద్,నవంబర్ 9,ప్రభాతవార్త:**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పి.ఈ.టి కుటుంబానికి ఉపా ధ్యాయులు ఆర్థిక సహాయాన్ని అందించారు.బషీరాబాద్ మండల పరిధి లోని గొట్టిగఖుర్దు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పి.ఈ.టిగా విధులు నిర్వహిస్తున్న మహేష్ గౌడ్ పాఠశాలలో విధులు ముగించుకొని అనంత రం తాండూర్ వెళ్ళి వస్తుండంగా రోడ్డుపై ఉన్న గుంతలో పడి మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న ఉపాధ్యాయులు మృతుడి తల్లికి బుధవారం ఆర్థిక సహాయంగా 45వేల రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో గొట్టిగ ఖుర్దు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.నర్సింగ్ రావు,పిఆర్టియు అధ్యక్షులు నరసింహా రెడ్డి,గౌరవ అధ్యక్షులు రవికాంత్, ప్రధాన కార్యదర్శి యన్. సంతోష్.తాపస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు వడిచర్ల సత్యం,యు.టి.ఎఫ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రతాప్, అశనప్ప,శ్రీశైలం, రాంచందర్, మురహరి నాథ్,మహేష్ కుమార్,ఈశ్వర్ గౌడ్,అనిల్ కుమార్, బిక్షపతి, రాములు, అయూబ్ పాష తదితరులుపాల్గొన్నారు.

## టిఆర్ఆర్ ఉచిత వైద్య సేవలు అభినందనీయం

**చౌడపూర్ నవంబర్ 9,ప్రభాతవార్త :**

మాజీ ఎమ్మెల్యే జిల్లా డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి,నియోజకవర్గ ప్రజలకు అందిస్తున్న ఉచిత వైద్య సేవలు అభినందనీయమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అశోక్ కుమార్ అన్నారు.బుధవారం మండల పరిది.లోని మందిపల్ గ్రామం నుంచి ,వివిధ జబ్బులతో బాధపడుతున్న వారి ని గుర్తించి,ఉచిత వైద్య సేవల నిమిత్తం టిఆర్ఆర్ జనరల్ ఆసుపత్రికి ,ఉచిత వాహనంలో తరలించి ఉచితంగా టిఆర్ఆర్ ట్రస్ట్ ద్వారా వైద్య చికిత్సలు ,శస్త్ర చికిత్సలు అందిస్తున్నారని అశోక్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మందిపాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు బుచ్చయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్,సలీం,బిసి సెల్ అధ్యక్షుడు లింగం,సీనియర్ నాయకు లు సంతి యాదయ్య,కేశవులు,హరి నాయక్,ఇబ్రహీం,పాండు,సుధీర్ ,సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రాము,పలువురు పాల్గొన్నారు.

## మహిళలు స్వయంశక్తితో ఎదగాలి

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 9, ప్రభాతవార్త:**

ప్రతి మహిళ స్వయం శక్తితో ఎదగాలనే ఉద్దేశంతో నవ్యఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఉచితంగా టైలరింగ్ తరగతులు నిర్వహిస్తున్నామని ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ శ్రీరమ్యవేణుగోపాల్ అన్నారు.ఈ సందర్భంగా బుదవవారం మండల కేంద్రంలోని నవ్యఫౌండేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమే మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఎంబిఆర్ నగర్ కాలనీలోని ఫౌండేషన్ కార్యలయంలో టైలరింగ్ తరగతు లను 35 రోజులపాటు ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు.తరగతుల అనంతరం ట్రైనింగ్ పొందన మహిళలకు ధృవీకరణ పత్రం అందిస్తు న్నామన్నారు.బాచ్‌కి 25మందకి మాత్రమే శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. మొదటి బ్యాచ్ ఉదయం 10:30గం నుండి 1:30గంటల వరకు,రెండవ బ్యాచ్ మధ్యాహ్నం 2:00గం నుండి 4:30గంటలవరకు తరగతులు నిర్వహిస్తామని ఆమే తెలిపారు.టైలరింగ్ నేర్చుకోవాలని అసక్తి ఉన్న మహిళలు మండల కేంద్రంలోని ఎంబిఆర్ నగర్‌లోని వీమార్ట్ సూపర్ మార్కెట్‌లో అప్లికేషన్ ఫారంలు లబిస్తాయని అన్నారు.అప్లికేషన్ ఫారం కు రెండు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు,ఆధార్ కార్డు జతచేయాలని చెప్పా రు.త్వరలో తరగులు ప్రారంబిస్తామని తెలిపారు.ఈ సదావకాశాన్ని సద్వి నియోగం చేసుకొవాలని ఆమే కొరారు.నవ్యఫౌండేషన్ ప్రదాన కార్యదర్శి వేణుగోపాల్ ఉన్నారు

## నైపుణ్యత పొంది వ్యాపారరంగంలో రాణించాలి

**ఘట్‌కేసర్, నవంబర్ 9, ప్రభాతవార్త:**

మేనేజ్‌మెంట్ విద్యలో ప్రావీణ్యత సాధిస్తే అవకాశాలు మెండుగా ఉంటా యని ఎన్ఎన్ఆర్‌జిఐ డైరెక్టర్ డాక్టర్ సీవీ.క్రిష్ణారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ సమీపంలోని నల్ల నర్సింహ్మారెడ్డి కళాశాలలో బుధ వారం మేనేజ్‌మెంట్ విభాగం ఎంబిఏ మొదటి సంవత్సరం విద్యార్థుల కు ఓరియెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. కళాశాల డైరెక్టర్ క్రిష్ణారెడ్డి మాట్లాడుతూ మేనేజ్‌మెంట్ విద్యా ర్థులకు అందిస్తున్న సదుపాయాలను తెలియజేశారు. కళాశాలలో చదివి వెళ్లిన పూర్వవిద్యార్థులు ఉద్యోగ అవకా శాలకే పరిమితం కాకుండా వివిధ వ్యాపార రంగాల్లో పారిశ్రామిక వేత్తలు గా రాణిస్తున్నారని పేర్కొన్నారు. మేనేజ్‌మెంట్‌లో వ్యాపారనిర్వహణ పద్ద తులు, నైపుణ్యతను పెంపొందించుకుంటే భవిష్యత్తులో మంచి అవకాశా లు వస్తాయని తెలిపారు. మేనేజ్‌మెంట్‌సైన్స్ విభాగం డీన్ డాక్టర్ టి. రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు ఎంతో ప్రయో జనకరంగా మేనేజ్‌మెంట్ విద్యను అందిస్తున్నామని అందుకు నిదర్శన ం గా తమ కళాశాల విద్యార్థులు ప్రముఖ కంపెనీలలో ఉద్యోగాలను పొం దారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్‌చైర్మన్ నల్ల నర్సిం హ్మారెడ్డి, డీన్లు డాక్టర్ జనార్దనరాజు, డాక్టర్ సిమెచ్.కృష్ణమోహన్, పలు విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి స్వచ్ఛంద సంస్థ చేయూత

**కొడంగల్,నవంబర్ 9ప్రభాతవార్త :**

విద్యార్థుల విద్యాభివృద్ధికి స్వచ్ఛంధ సంస్థ చేయూత అందించడం హర్షణీ యమని మండల విద్యాధికారి కల్వకోటి రాంరెడ్డి అన్నారు.మండల పరిధిలోని కస్తూర్‌పల్లి యూపీఎస్ పాఠశాలకు బెంగుళూరుకు చెందిన అవసరం స్వచ్ఛంధ సంస్దవారు రూ.2లక్షల వ్యయంతో డిజిటల్ క్లాసులకు అవసరమైయ్యే కంప్యూటర్, ఇన్వింటర్, ప్రింటర్,స్మార్ట్ టీవీ,గేమ్స్ మెటిరియల్‌ను అంద జేశారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్వచ్ఛంధ సంస్ద ప్రతినిధి ఇందనూ ర్‌కు చెందిన శ్రీకాంత్‌రావు పాఠశాలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... విద్యార్థుల విద్యాబి వృద్ధికి స్వచ ్ఛంధ సంస్ద తోడ్పాటునందించ డం సంతోషకరమన్నారు. స్వచ్ఛంధ సంస్దవారు అందించిన వాటిని సద్విని యోగం చేసుకొని విద్యలో రాణించాలని అన్నారు.అనంతరం ఎంఈఓ విద్యార్థు లకు డిజిట ల్ క్లాసులను ప్రారంబించారు.కార్యక్రమంలో పాఠశాల యాజమాన్య కమిటీ చెర్మేన్ రాములు, పాఠశాల ప్రధానోపాద్యాయులు రజిత, ఉపాద్యాయులు శరణ్,సతీష్, రేణుకాభాయి, మిల్కారాణిలతో పాటు గ్రామస్థులు విద్యార్దులు పాల్గొన్నారు.

## నూతన మత్స్యసహకార సంఘం ఏర్పాటు

**బొంరాస్‌పేట్,నవంబర్9,ప్రభాతవార్త ః**

వికారాబాద్ జిల్లా మత్స్యశాఖ అధికారి(ఎడి)చరితరెడ్డి ఆధ్వర్యంలో బొంరా స్‌పేట్ మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో నూతన మత్స్యసహకార సంఘం రిజిస్ట్రేన్ పూర్తిచేసి వారికి అనుమతిపత్రంనుఆమే చేతుల మీదుగా అందించడం జరిగిందని సర్పంచ్ హన్మంతు అన్నారు.ఇన్ని రోజుల నుండి గ్రామంలో మత్స్యసహకార సంఘం లేకపోవడంతో తమకు ప్రభుత్వం నుం డి వచ్చే పథకాలు అందేవికాదని,సంఘం ఏర్పాటు కావడంపట్ల వారు సంతో షం వ్యక్తం చేశారు.నూతనంగా 13మందితో సంఘం ఏర్పాటు చేయడం జరి గిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కేశవులు, బాలయ్య, ఎల్లయ్య, శ్రీనివా సులు, లాలప్ప, వెంకటయ్య, శ్రీనివాస్, నర్సిములు, రాములు, రాంచెన్నయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారి

### -జిల్లా వ్యవసాయాధికారి గోపాల్

**బొంరాస్‌పేట్,నవంబర్9,ప్రభాతవార్త ః**

వికారాబాద్ జిల్లా వ్యవసాయాధికారి గోపాల్ బొంరాస్‌పేట్ మండలం మెట్ల కుంట గ్రామంలో క్షేత్రస్థాయిలో రైతులు సాగుచేసిన పంటలను పరిశీలిం చారు.రైతులు సాగుచేసిన పంటల వివరాల నమోదుప్రక్రియతోపాటు కంది పంటలను పరిశీలించి కందిలో ఆకుగూడ పరుగును పూతదశలో నివారించక పోతే పంట దిగుబడి తగ్గుతుందన్నారు.కంది పంటలతోపాటు పత్తి,వరి, వేరుశేనగ పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించి అధిక దిగుబడి,పురుగుల నివారణపై రైతులకు పలుసూచనలు చేశారు. కార్యక్రమంలో ఎఈఓ స్వా తి, సర్పంచ్ నారాయణ,రైతుబంధు గ్రామ అధ్యక్షులు రమణరెడ్డి, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, నవంబర్ 9. ప్రభాతవార్త ః**

గుండెపోటుతో మృతి చెందిన టీఆర్ఎస్ నాయకుడి కుటుంబాన్ని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి బుధవారం పరామర్శించారు. మేడ్చల్ మండలంలోని నూతన్‌కల్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకుడు నవీన్‌గౌడ్ ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందాడు. ఈ విషయాన్ని తెలుకున్న మంత్రి బుధవారం గ్రామంలోని అతని ఇంటికి వెళ్లి కుటుంబసభ్యులను కలిసి ఓదార్చారు. ఎలాంటి ఇబ్బంది పడకుండ ఉండేందుకు తనవంతు సహకారం అందించి ఆదుకుంటానని వారికి అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపి పి రజిత రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, సొసైటీ చైర్మన్ సురేష్‌రెడ్డి, నాయకులు యూనుస్ పాష తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పునర్నిర్మాణమే ఏబివిపి లక్ష్యం

**షాబాద్, నవంబర్ 9, ప్రభాతవార్త :**

జాతీయ పునర్మిర్మాణమే ఏబీవీపీ లక్ష్యమని ఏబీవీపీ విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ తెలిపారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శంషాబాద్ విభా గ్‌లోని షాబాద్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం శ్రీశిశుమందిర్ పాఠశాలలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో విభాగ్ కన్వీనర్ కళ్లెం సూర్యప్రకాష్ మాట్లాడుతూ.... ఏబీవీపీ ప్రపంచంలోనే పెద్ద విద్యార్థి పరిషత్ అని విద్యారంగ సమస్యలపై నిరంతరం కృషి చేస్తుందని సమాజంలో జరిగే అన్యాయాలపై నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. అలాగే సమాజానికి ఆపద వస్తే విద్యార్థులుగా తమవంతు సాయం చేస్తుంద న్నారు. నూతన కార్యవర్గం కూడా అ విధంగా ముందుకు రావాలని తెలిపా రు. జాతీయ జెండా ఎగరవేయడానికి ఏబీవీపీ కార్యకర్తలు ఎంతోమంది తమ ప్రాణాలర్పించారని, జాతీయ పునర్మిర్మాణం ఏబీవీపీ లక్ష్యంగా పనిచే స్తుందన్నారు. ప్రపంచ దేశాలకు ఏబీవీపీ విశ్వగురువు కావాలని ఆ విధంగా ఏబీవీపీ విద్యార్థుల చదువుతో పాటు విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం చేయడానికి సిద్ధంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈకా ర్యక్రమంలో ఏబీవీపీ నూతన కార్యవర్గం ఉపాధ్యక్షులు శివరామకృష్ణ, నం దు, నగర కార్యదర్శి ప్రవీణ్, సంయుక్త కార్యదర్శులుగా ప్రేమ్‌కుమార్, మ ధుకిరణ్, కన్వీనర్‌లుగా ఎన్నుకున్నారు.

## మత్స్యశాఖ సొసైటీని ఏర్పాటు చేయాలని సర్పంచ్‌కు వినతి

**యాచారం, నవంబర్ 9 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో ముదిరాజ్ యువజన సంఘం అధ్యక్షుడు సామ బాలకృష్ణ ముదిరాజ్, ఉపాధ్యక్షుడు గుండెమోని రాఘవేం దర్ ముదిరాజ్, మేకం బాలరాజు ముదిరాజ్‌ల ఆధ్వర్యంలో బుధవారం గ్రా మ సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీకి బుధవారం మత్స్యశాఖ సొసైటీ ఏర్పా టు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా సర్పం చ్ ఉదయశ్రీ మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల జీవనోపాధి రీత్యా చెరువుల్లో చేపల పెంపకం, చేపలు పట్టడం వారి వృత్తి అని, వారి సొసైటీ ఏర్పాటుకు మా పాలకవర్గం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని తెలిపారు. అదే విధంగా కుల పెద్దలందరూ గ్రామ సర్పంచ్‌కు, పాలకవర్గ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## మేడ్చల్ ఎంపిడివోగా పద్మావతి

**మేడ్చల్, నవంబర్ 9. ప్రభాతవార్త ః**

మేడ్చల్ ఎంపిడివో పద్మావతి బాధ్యతలు చేపట్టగా, ఆమెను ప్రజా ప్రతిని ధులు, నాయకులు కలిసి సన్మానించారు. మేడ్చల్ ఎంపిడివో రమా దేవి బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో కీసర నుండి పద్మావతి బదిలీపై వచ్చి మేడ్చల్ ఎంపిడివోగా బాధ్యతలు తీసుకుని బుధవారం విధుల్లో చేరారు. ఈ సంర్భరంగా ఎంపిడివోకు స్వాగతం పలికి మేడ్చల్ ఎంపిపి రజిత రాజ మల్లారెడ్డి, జడ్పిటిసి శైలజ విజయనందరెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్, మా జి జడ్పిటిసి శైలజ హరినాథ్‌లు మండల పరిషత్ కార్యాలయంలో ఆమెను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సురేందర్ ముదిరా జ్, మండల కో ఆప్షన్ సభ్యురాలు రుక్సానా, ఎంపిటి సిలు కుమార్ యా దవ్, రఘు, ఆశా సుల్తాన, మాజి సర్పంచ్ రాజమ ల్లారెడ్డి, సొసైటీ చైర్మ న్‌లు సురేష్‌రెడ్డి, రణదీప్‌రెడ్డి, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి దర్శన్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, యూనుస్ పాష, రవీందర్, మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమానికి ఆహ్వానం

**శంకర్‌పల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త :**

శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీవివేకానంద హై స్కూల్ 1998-99 పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఈనెల 13న ఆదివారం రెడ్డిపల్లి ఓ ఫాం హౌస్‌లో ఉంటుందని, ఈకార్యక్రమానికి వివేకానంద విద్యాసంస్థల చైర్మెన్ హన్మంత్‌రెడ్డి హాజరవుతున్నారని శ్రీ వివేకానంద ఫ్రెండ్స్ ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం గురుజీని శాలువాతో మిత్రులు సన్మానించి కార్య క్రమానికి రావాలని ఆహ్వానించారు.



మృతుడి కుటుంబాన్ని పరామర్శిస్తున్న సునీతారెడ్డి

## అధైర్య పడకండి.. అండగా ఉంటాం

### -రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

**కొల్చారం, నవంబర్ 9 ప్రభాతవార్త:** రెండు రోజుల క్రితం విద్యుత్ షాక్‌తో మృతి చెందిన బ్యాగరి సుధాకర్ కుటుంబాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పరామర్శించారు. బుధవారం సంగాయి పేట గ్రామంలోని బ్యాగరి సుధాకర్ ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి భార్య అలీసాను మృతికిగల కారణాలను అడిగి తెలుసుకొని భరోసా కల్పించారు. మృతుని భార్యకు ఆర్థిక సహాయం అందజేశారు. వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని సునితారెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాంపల్లి గౌరీశంకర్, జెడ్పీటీసీ మేఘమాల సంతోష్, సంగాయిపేట సర్పంచి మానస శ్రీనివార్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పెరోళ్ల విష్ణువర్ధన్‌రెడ్డి, చిన్నఘనపూర్ సర్పంచి ఇందిరా ప్రియదర్శిని సందీప్, చిన్నఘనపూర్ సొసైటీ వైస్ చైర్మన్ పెల్లెళ రాజాగౌడ్, సీడీసీ మాజీ చైర్మన్ సూరెగారి నరేందర్‌రెడినడ, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి, మెదక్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రిరెడ్డి, టీఆర్ఎస్ నాయకులు చిట్యాల యాదయ్య, వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, టీఆర్ఎస్ నాయకులు సంగమేశ్వర్‌రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తునికి నల్ల పోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు

**కౌడిపల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త :** తునికీ నల్ల పోచమ్మ ఆలయ హుండీ ఆదాయం రూ.4,20,349లు వచ్చినట్లు ఆలయ ఈఓ మోహన్ రెడ్డి తెలిపారు. బుధవారం శ్రీనల్లపోచమ్మ ఆలయ ప్రాంగణంలో దేవా దాయశాఖ సూపరింటెండెంట్ శివరాజ్, ఈవో మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గ్రామపెద్దలు సమక్షంలో ఆలయ హుండీ లెకి ంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## క్రీడాకారుడికి ఆర్థిక సహాయం అందచేత

**మెదక్,నవంబర్ 9, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం రుద్రారం గ్రామానికి చెందిన శ్రీకాంత్ ఇటీవల బెంగళూరులో నిర్వహించిన టీ20 క్రికెట్ టోర్నమెంట్లో హైదరబాదు జట్టుకు ఆడాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న శ్రీకాంత్‌కు భాజాపా నేత, హైకోర్టు సీనియర్ న్యాయవాది తాళ్లపల్లి రాజశేఖర్ ఆర్థిక సహాయం పంపగా భాజాపా మండల అధ్యక్షుడు పోగుల రాజు బుధవారం ఆయనకు అందించారు. భవిష్యత్తులో అన్ని విధాలుగా సహాయపడుతానని ఆయన హామి ఇచ్చారు. కార్యక్రమంలో భాజాపా సీనియర్ నాయకులు వనం నర్సింలు, మంగళి యాదగిరి, రుద్రారం ఉప సర్పంచి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్ గౌడ్, లక్ష్మణ్, ఓబిసి మోర్చ అధ్యక్షులు మూర్తి శంకర్, బిజెవైఎం ఉపాధ్యక్షుడు బాబు, బిజెవైఎం జిల్లా కోశాధికారి మధు, చింటు, నాని, మహేష్, గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటో కార్మికుల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి



మాట్లాడుతున్న సిఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజు

**మెదక్, నవంబర్ 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికుల వెల్ఫెర్ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి బస్వరాజు డిమాండ్ చేశారు. బుధవారం చిన్నశంకరంపేట మండలం గవ్వలపల్లి చౌరస్తాలో సిఐటియూ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఉపాధి అవకా శాలు లేక కార్మికులు ఆటోలను నడుపుకుంటున్నారని, పెట్రోల్,డీజిల్ ధరలను పెంచడంతో వారు తీవ్రంగా నష్టపోయారన్నారు. దీనికి తోడు పోలీసులు ఆటోలపై నిర్దాక్షిణంగా చలానాలను విదించడంతో రోజంతా కష్టపడి సంపాదించిన సోమ్ము చలనాలను కట్టడానికే సరిపోతుందన్నారు. భవన నిర్మాణా కార్మికులు ఏర్పాటు చేసినట్లుగా ఆటో కార్మికులకు కూడ ప్రభుత్వం వెల్ఫెర్ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు శేఖులు, సిఐటియు జిల్లా నాయకు రాలు నర్సమ్మ, ఆటో యూనియన్ అధ్యక్షుడు సిద్దిరాములు, ప్రవీణ్,వడ్డె ఎల్లస్వామి, నర్సింలు,లక్ష్మీనారాయణ,చందు, బాబాగౌడ్ పాల్గొన్నారు.

## నేటి వేణుగోపాలస్వామి ఆలయంలో హవనపూజలు

**ఘట్‌కేసర్, నవంబర్ 9, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ గ్రామంలోని శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి దేవాలయంలో ఈనెల 10 నుంచి 13 వరకు వాసుదేవ మూలమంత్ర హవనము నిర్వహిస్తున్నట్లు ధర్మకర్తలు తెలిపారు. ఆలయంలో హవన పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ వంశపారం పర్య ధర్మకర్తలు అంబారిపేట వంశస్థుల కుటుంబసభ్యులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. గురువారం సాయంత్రం విష్వక్సేన ఆరాధన, పుణ్యహావాచనం, అంకురార్పణ, ఆరగింపు, నివేదన 11న ఉదయం బాలభోగం, అగ్నిప్రతిష్ఠ, వాసుదేవ మూలమంత్రంజపం, సుదర్శన నారసింహ హవనము, కుంకుమా ర్చన, లఘుపూర్ణాహుతి, నివేదన శాత్తుముర్రై, మూతమంత్ర హవనము, 12న బాలభోగం మూలమంత్రహవనము, జపము, స్థపన, తిరువంజనము, లఘు పూర్ణాహుతి, సాయంత్రం మూలమంత్ర హవనము, జపము, లఘుపూ ర్ణాహుతి, 13న బాలబోగం, వాసుదేవ మూలమంత్రం, హవనము, జపము, శ్రీపుష్పయాగం, మహాపూరా ్ణహుతి, శాంతి కళ్యాణం, ఆరగింపు, నివేదన, ఋత్విక్ సన్మానములు జరుగుతాయని తెలిపారు. ఈసందర్భంగా విశిష్ట వ్యక్తి పురస్కార గ్రహీతలు డాక్టర్ కందాడై పెరుమళ్లాచార్యులు, శ్రీమాన్ కండ్లకుంట వెంకనరసింహచార్యులులకు సత్కారం ఉంటుందని, భక్తులు అధిక సంఖ్యలో హవనంలో పాల్గొని వస్తు, ధనరూపేణ సహకరించి స్వామి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసి బస్సు

**తాండూరు, నవంబరు 9, ప్రభాతవార్త :**

ద్విచక్ర వాహనాన్ని ఆర్టీసి బస్సు ఢీకొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన వికారాబా ద్ జిల్లా తాండూరులో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరా ల ప్రకారం.. కోడంగల్ మండలం ఉడిమేశ్వరం గ్రామానికి చెందిన నందిగామ సాయప్ప గౌతాపూర్ సమీపంలో రాములు అనే వ్యక్తికి చెందిన పాలిషిం గ్ యూనిట్లో పనిచేస్తుంటాడు. బుధవారం మధ్యా హ్నం సాయప్ప అదే పాలిషింగ్ యూనిట్లో పనిచే స్తున్న హనుమమ్మతో కలిసి తన ద్విచక్ర వాహ నంపై గౌతపూర్- తాండూరు రోడ్డు మార్గంలోని భారత్ పెట్రోల్ బంక్‌లో పెట్రోల్ పోసుకోవాడానికి వెళ్తుండగా.. తాండూరు నుండి చించోళి వెళ్తున్న ఆర్టీసి బస్సు ద్విచక్ర వాహనాన్ని ఢికొట్టింది. ఈ క్రమంలో సాయప్ప అక్కడికక్కడే మృతి చెందగా.. హనుమమ్మకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108కు సమాచారం అందించి గాయాల పాలైన హనుమమ్మను పట్టణంలోని జిల్లా అసు పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కరణ్ కోట్ ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి సంఘటన స్థలానికి చేసురకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమా ర్టం నిమిత్తం ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించా రు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసు కొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



సింగన్నగూడెంలో కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న జహంగీర్

## ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకోవాలి : ఎంఎంసి చైర్మన్ జహంగీర్

**ములుగు, నవంబర్ 9 (ప్రభాతవార్త):** ప్రభుత్వం ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం అమ్ముకొనిలాభపడాలని వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ అన్నారు. మండల పరిధిలోని క్షీరసాగర్, తునికిబొల్లారం, నర్సాపూర్, సింగన్నగూడ గ్రామాల్లో సహకార సంఘం ఏర్పాటు చేసిన వద్ద కొనుగోలు కేంద్రాలను బుధవారం డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సలీం, రైతు సమితి అధ్యక్షుడు నర్సింహారెడ్డి, రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షుడు జుబేర్‌పాషాతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా సమీప ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి గిట్టుబాటు ధర కల్పించేందుకు చర్యలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు లింగారెడ్డి, సర్పంచులు కాయితి యాదమ్మ, నర్సింగరావు, మల్లేశ్‌యాదవ్, బొల్లెపల్లి బాలకృష్ణ, ఎంపిటిసిలు కొన్యాల మమతబాల్‌రెడ్డి, నవ్యశ్రీరాజేందర్‌రెడ్డి, ఏఈఓలు రమ, చంద్రశేఖర్‌రెడ్డి, బాలయ్య, నాయకులు ఎంజాల ఐలయ్యయాదవ్, నగేష్, పుల్లబోయిన అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### సేంద్రియ ఎరువులను వినియోగించాలి

**కోహెడ, నవంబర్ 9, ప్రభాతవార్త :** వ్యవసాయంలో రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం మితిమీరిపోయి ఆందోళనకరస్థాయిలో భూమి ఉందని.. దీంతో సేద్యపు భూములు గుల్లబారి సాగుకు పనికి రాకుండా పోతున్నాయని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఏరియా సహస్ర క్రాప్ సైన్స్ మేనేజర్ మహిపాల్ అన్నారు. మండల పరిధిలోని చెంచెల్ చెరువు పల్లిలో బుధవారం సహస్ర క్రాప్ సైన్స్ ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులు వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువుల వినియోగాన్ని నియంత్రించి సేంద్రియ ఎరువులను వినియోగించాలన్నారు. ప్రభుత్వ ఆమోదం పొందిన ఆర్గానిక్ ఉత్పత్తులను వినియోగించి అధిక దిగుబడి పొందాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ భీంరెడ్డి సత్యవతి రాజిరెడ్డి, ఎంపిటిసి తూటి సుజాత బాపురెడ్డి, ఉప సర్పంచ్ ఎల్లబోయిన మల్లేశం, రైతు సమితి కో-ఆర్డినేటర్ భీంరెడ్డి సుదర్శన్‌రెడ్డి, టీఎస్‌ఓ సుధాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

### వికలాంగులకు బస్‌పాస్‌ల అందజేత



వికలాంగులకు బస్ పాసులను అందిస్తున్న సర్పంచ్

**కోహెడ, నవంబర్ 9, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ సర్కారు ఆర్టీసి నుంచి వికలాంగులకు 50 శాతం సబ్సిడీతో బస్ పాస్‌ను అందిస్తుందని సర్పంచ్ పెర్యాల నవ్య, పాక్స్ చైర్మన్ పెర్యాల దేవేందర్‌రావు అన్నారు. కోహెడ గ్రామ పంచాయతీలో బుధవారం 60 మంది వికలాంగులకు వారు బస్ పాస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి వికలాంగునికి 50 శాతం సబ్సిడీపై బస్‌పాస్ అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఫీ, కారోబార్ అనిల్, టిఆర్ఎస్ నాయకులు మల్లేశం, ఆర్టీసి కార్మికులు జనార్ధన్‌రెడ్డి, ఉల్లి మోగిలి, వికలాంగులు, దుంబల వేణుగోపాల్, రాములు, వేల్పుల బాలయ్య, లక్ష్మీనారాయణ. బండ రాజు తదితరులు పాల్గొన్నారు.

### ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



కొత్తపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**రాయపోల్, నవంబరు 9, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని ఎంపీపీ కల్లూరి అనిత శ్రీనివాస్, జడ్పిటీసీ లింగాయపల్లి యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్ప లక్ష్మి అన్నారు. రాయపోల్ మండల కేంద్రంతో పాటు తిమ్మక్కపల్లి, చిన్నమాసాన్‌పల్లి, లింగారెడ్డిపల్లి, ముంగాజిపల్లి, రాంసాగర్, వీరానగర్, రామారం, గొల్లపల్లి, టెంకంపేట, కొత్తపల్లి గ్రామాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి బుధవారం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు విక్రయించవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు రేకుల మున్నా, పిఏసిఎస్ వైస్ చైర్మన్ పాల రవీందర్‌గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్ హైమాద్, ఏపిఎం దుర్గాప్రసాద్, ఎంపీడీవో మునయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు మౌనికరాజిరెడ్డి, నిర్మలరాజిరెడ్డి, బుచ్చమ్మ, అమృతబాయి, రామోళ్ల స్వామి, సంధ్యారాణిగణేష్, వెంకట నర్సింహారెడ్డి, సరోజనహన్మంత్, షేకమ్మ, సత్తమ్మయాదగిరి, ఉప సర్పంచ్‌లు ఏక్కల మల్లేశం, శ్రీనివాస్‌గుప్తా, రాజిరెడ్డి, నాయకులు రజిన్ కాంత్, షాదుల్లా, చిన్న రాజు,రాగి చంద్రం, నాగులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని గోదాములకు తరలించాలి

### సిపిఎం డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు

**నర్సాపూర్, నవంబర్ 9, ప్రభాతవార్త:** కొనుగోలు కేంద్రాలనుంచి ధాన్యాన్ని వెంటనే గోదాములకు తరిలించాలని సిపిఎం నర్సాపూర్ డివిజన్ కార్యదర్శి కడారి నాగరాజు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద లారీలు రాకపోవడంతో ధాన్యం ఎప్పుడు పోతుందోనని రైతులు ఎదురుచూపులు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం అన్ని రైస్‌మిల్లర్‌లను ధాన్యాన్ని తీసుకోవాలని చెప్పినా స్థలం లేక తీసు కోవడం లేదన్నరు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సంచులు నింపి ఉన్నప్పటికి లారీ లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఇప్పటికైనా అధికారుల కొనుగోలు కేంద్రాల్లో నిల్వఉన్న ధాన్యాన్ని గోదాములకు తరిలించాలని ఆయన కోరారు.

### మల్లిఖార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**నర్సాపూర్, నవంబర్ 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామంలోగల శ్రీభ్రమరాంబిక సహిత మల్లికార్జునస్వామి ఆలయంలో బుధవారం ఆలయ నిర్మాణ దాత, గౌడ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్, బిజెపి నేత వాల్దాస్ రాధామల్లేష్‌గౌడ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి గౌడిచర్ల హరిప్రసాద్‌శర్మ ఈ పూజలు చేశారు. మల్లికార్జునస్వామికి అభిషేకం, అర్చన, హారతి తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రాధామల్లేష్‌గౌడ్ మాట్లాడుతూ మంగళవారం చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాన్ని మూసివేయడం జరిగిందన్నారు. కాగా బుధవారం ఆలయాన్ని శుద్ది చేసి ప్రత్యేక పూజలు జరిపించడం జరిగిందని తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి

**కొమురవెల్లి, నవంబర్ 9, ప్రభాతవార్త :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలోని టిఆర్ఎస్ సర్కారు పాలనలో రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మండలపరిధిలోని కిష్టంపేట గ్రామంలో బుధవారం ఆయన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రైతుల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృతనిశ్చయంతో పనిచేస్తున్నారని తెలిపారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులను నిర్మించి రైతులకు సాగు నీరు అందిస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఈ ప్రాంతం సస్యశా ్యమలం అవుతుందన్నారు. రైతులకు సాగునీరు అందించిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందనా న్నరు. దేశంలో ఎక్కడ లేని విధంగా టిఆర్ఎస్ సర్కారు రైతులకు 24 గంటల ఉచిత కరెంట్, రైతు బీమా, పంట పెట్టుబడి అందిస్తుంద న్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు ప్రతి వరి గింజను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే అమ్ముకోవాలన్నారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధరను పొందాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కరుణా కర్, జడ్పీటిసి సిద్దప్ప, ఎంపిటిసి మహిపాల్‌రెడ్డి, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, కొమురవెల్లి అలయ చైర్మన్ గీస బిక్షపతి, సర్పంచ్‌లు పచ్చిమడ్ల స్వామి, సద్ది కృష్ణరెడ్డి, నాయకులు ఎర్రుల మహేష్,

# భక్తజనంతో నిండిన రామునిబండ ఆలయం

### జాతరలో పాల్గొన్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి



రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**జగదేవ్‌పూర్, నవంబర్ 9 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి గ్రామంలో వెలసిన శ్రీసీతారాముల ఆలయం ఉత్సవాలు రెండో రోజు ఘనంగా కొనసాగాయి. బుధవారం భక్తులు ఆలయం ముందున్న గుండంలో స్నానాలు ఆచరించడానికి పోటీపడ్డారు. జిల్లా నలుమూలల నుండి వచ్చినభక్తజనంతో రామునిబండ కిక్కిరిసిపోయింది. ఇదిలావుండగా మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు శ్రీ కోదండరామున్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకు ముందు పూజారి వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మాట్లాడుతూ దాతల సహకారంతో ఆలయం పునర్ నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని స్థానిక సర్పంచ్ దుబ్బాక కుమార్, ఆలయ చైర్మన్ రవీందర్‌రెడ్డి ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ రాచ మల్ల ఉపేందర్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ ఇద్రసేనారెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరంఅధ్యక్షుడు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షుడు కారింగుల కిరణ్‌గౌడ్, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, తెరాస మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, ఎంపిటిసి కొత్త కవితశ్రీనివాస్‌రెడ్డి, తెరాస నాయకులు హేమ సురేష్, కొండయ్య, బుద్ద నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గవర్నర్ వ్యవస్థను భ్రష్టుపట్టిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ

### -ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ, ఎఫ్‌డిసి చైర్మన్‌లు

**గజ్వేల్, నవంబర్ 9 (ప్రభాతవార్త):** రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన గవర్నర్ వ్యవస్థను కేంద్రంలోని బిజెపి సర్కార్ బ్రష్టు పట్టిస్తుందని ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని మార్కెట్‌యార్డులో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై కక్షకట్టి ప్రధాని నరేంద్ర మోడి, అమిత్‌షాలు సిబిఐ, ఈడిలను దుర్వినియోగపరుస్తున్నారన్నారు. కేంద్రం టిఆర్ఎస్ లక్ష్యంగా వేధింపులకు పాల్పడుతున్నట్లు విమర్శించారు. బిజెపి తాటాకు చప్పుళ్ళకు బెదిరే సమస్య లేదని, తగిన రీతిలో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు హెచ్చరించారు. తెలంగాణలో బిజెపి పాగా వేయాలని ప్రయత్నిస్తుందని, బిజెపి పగటి కలలు మానుకోవాలన్నారు. బిజెపికి రాష్ట్రంలో ఆదరణ లేదని మునుగోడు ఎన్నికలతో తేలిపోయిందని, ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వంపై కక్ష సాధింపు చర్యలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బెండె మధు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ రవీందర్‌రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భాస్కర్‌రెడ్డి, ప్రవీణ్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మురళీయాదవ్ తదితరులు

## టిఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం

### నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్

**నర్సాపూర్, నవంబర్ 9, ప్రభాతవార్త:** టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం అయిందని మున్సిపల్ చైర్మన్, బిజెపి నేత మురళీ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం నర్సాపూర్‌లో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రతి పనికి పర్సంటేజీలు అడుగుతున్నారని, ముఖ్యంగా రెవెన్యు శాఖలో అవినీతి విపరీతంగా పెరిందన్నారు. కాగా రెసిడెన్షియల్ హాస్టళ్లలో విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్నారని ఆరోపించారు. కేవలం జీతాలపై ఆధారపడి బతుకుతున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు నెలనెల జీతం సక్రమంగా రాకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు నెలనెల జీతాలు సక్రమంగా ఇవ్వాలని మురళీయాదవ్ డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిఫల్ కౌన్సిలర్‌లు గోడ రాజెందర్, ఎరుకలి యాదగిరి, నాయకులు కొత్త శ్రీనివాస్‌గుప్త, రమేశ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### పేదలకు వరం సిఎంఆర్‌ఎఫ్

**తొగుట, నవంబర్ 9, ప్రభాతవార్త :** పేదలకు వరం సిఎంఆర్‌ఎఫ్ అని టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి అన్నారు. మంత్రి హరీష్ రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి సహకారంతో మంజూరైన 34 మంది లబ్ధిదారులకు రూ.750000 విలువైన చెక్కులను ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం పంపిణీ చేశారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రైవేటు అసుపత్రుల్లో చికిత్స పొందుతున్న బాధితులకు పార్టీలకతీతంగా సిఎంసహాయనిధి ద్వారా ఎల్ఓసి, సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందించడం జరుగుతుం దన్నారు. కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ హరికృష్ణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ దోమల కొమురయ్య, కంది రాంరెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు సిరినేని గోవర్ధన్‌రెడ్డి, కంకణాల నర్సింలు, బొడ్డు నర్సింలు, కుంభం శారదారఘోత్తంరెడ్డి, పత్కుల లీలాదేవి వెంకటేశం, వేల్పుల స్వామి, నాయకులు సుతారి రమేష్, కనకయ్య, టీచర్ నర్సింహరెడ్డి, నరేందర్‌గౌడ్, అనిల్, మహేష్ పాల్గొన్నారు.

**దుబ్బాకలో...**

ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అదేశాలమేరకు అక్బర్‌పేట గ్రామానికి చెందిన సత్యాగౌడ్‌కు బుధవారం టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు మండల కుమార్, ఉప సర్పంచ్ నరేష్‌గౌడ్, ప్రధానకార్యదర్శి మండల సుమన్, నాయకులు కూతురు కుమారస్వామి, మండల యాదగిరి, పయ్యావుల భూమయ్య చేతుల మీదుగా సిఎ ంఆర్‌ఎఫ్ చెక్కును అందజేశారు.

### సిఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు అండ : సర్పంచ్

**మర్కుక్, నవంబర్ 9 (ప్రభాతవార్త):** అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందులకు గురయ్యే పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఎర్రవల్లి సర్పంచ్ భాగ్యబిక్షపతి అన్నారు. బుధవారం ఎర్రవల్లి గ్రామానికి చెందిన మిట్టపల్లి రాంరెడ్డికి సిఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా వచ్చిన రూ.30వేల చెక్కును సర్పంచ్ భాగ్యబిక్షపతి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ బాలరాజు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కెసిఆర్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అనారోగ్యంతో బాధ పడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందినవారికి సిఎం రిలీఫ్‌ఫండ్ ఎంతో భరోసా ఇస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మల్లేశం ఉన్నారు.

# బిజెపి పతనానికి మునుగోడుతో ముహూర్తం

### ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



చేబర్తిలో ధాన్యం కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, నవంబర్ 9 (ప్రభాతవార్త):** రైతు వ్యతిరేక బిజెపి ప్రభుత్వానికి మునుగోడుతో ముహూర్తం ఖరారైందని, ప్రధానమంత్రి నరేంద్రమోడి రైతుల నడ్డి విరుస్తున్నారని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చేబర్తి, వర్ధరాజ్‌పూర్ గ్రామాల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, స్థానిక సర్పంచ్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో రైతుల కోసం రైతుబంధు, రైతుబీమా పథకాలను తీసుకు వచ్చారని తెలిపారు. రైతుల బావులవద్ద మోటార్లకు మీటర్లు పెట్టే బిజెపి ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దేశ వ్యాప్తంగా రైతులకు మేలు చేకూరే విధంగా పండించిన ధాన్యం గిట్టుబాటుధరకు కొనుగోలు చేయడంతో పాటు రైతుబంధు, రైతుబీమా అమలుచేసి రైతులను ఆదుకునేందుకే బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, సర్పంచ్‌లు అశోక్, ప్రవీణ్, పిఏసిఎస్ సిఈఓ రాములు, డైరెక్టర్లు, నాయకులు, రైతులు, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



కొనుగోలుకేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపిపి లతారమేష్‌గౌడ్

## దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు

### -ఎంపిపి అధ్యక్షురాలు లతారమేష్‌గౌడ్

**వర్గల్, నవంబర్ 9 (ప్రభాతవార్త):** రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని ఎంపిపి అధ్యక్షురాలు లతారమేష్‌గౌడ్, జెడ్‌పిటిసి బాలుయాదవ్, పిఏసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం వర్గల్, శాకారం, మజీద్‌పల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తేవాలన్నారు. ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ.2060, బి-గ్రేడ్ ధాన్యానికి రూ.2040 మద్దతు ధర ప్రభుత్వం అందిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వారం రోజులలోపు రైతుల ఖాతాలలో డబ్బులు జమ అవుతాయని, చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. అలాగే గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు కొనుగోలుకేంద్రాల నిర్వాహకులు సిద్ధంగా ఉంచాలని, రైతులకు ఇబ్బందులు కలిగించవద్దని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారుల దృష్టికి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలు గోపాల్‌రెడ్డి, భీంరెడ్డి, ప్రవీణ్, స్వామి, కరుణాకర్, పంగ శ్యామల, జాలిగామ లతశివరాంగౌడ్, నారాయణ, హనుమంతు, సీఈఓ జితేందర్‌రెడ్డి, ఏఈఓ భారతి తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆసరాగా సిఎం సహాయనిధి

### -మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

**గజ్వేల్, నవంబర్ 9 (ప్రభాతవార్త):** ప్రజల ఆరోగ్యం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో రూ.లక్షా 30వేల సిఎం సహాయనిధి చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహ్మదీపూర్ గ్రామానికి చెందిన తలారి లక్ష్మినర్సయ్య రూ.60వేలు, సిద్దోళ్ళ ముత్యాలమ్మ రూ.35వేలు, కదారి యాదయ్యకు రూ.35వేలు చెక్కులు మంత్రి హరీశ్‌రావు చొరవతో మంజూరు అయ్యాయని తెలిపారు. పేదల సంక్షేమం కోసం సిఎం కెసిఆర్ కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూనే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు మద్ది రాజిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ చాడ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి ఆనందం, తెరాస మండల ప్రధాన కార్యదర్శి రమేష్‌గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు నిజామొద్దీన్, నాయకులు వడ్ల నరేష్, ప్రభాకర్, కుంట కిష్టారెడ్డి, చాకలి శ్రీను, బాల్‌రాజు, వెంకట్, ఐలయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన సునీతారెడ్డి



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సునీతారెడ్డి

**నర్సాపూర్, నవంబర్ 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కాజిపేట గ్రామంలో బాధిత కుటుంభ సభ్యులను బుధవారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి పరామర్శించారు. కాజిపేట గ్రామానికి చెందిన ముచ్చర్ల విజయ్‌గౌడ్ ఆత్మహత్య చేసుకోని మృతి చెందాడు, కొడుకు మృతి చెందాడన్నా వార్త విన్న అతని తల్లి స్వరూప గుండెపోటుతో మృతి చెందడం జరిగింది. ఈవిషాదకర సంఘటన విషయం తెలుసుకున్న రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్షారెడ్డి వారి స్వగృహానికి వెళ్ళి బాధిత కుటంభ సభ్యులను పరామర్శించి ఓదార్చి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా వారి మృతి తన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సమయంలో రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ వెంట గ్రామ టిఆర్ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, నాయకులు మదన్‌మోహన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు శ్రీనివాస్‌రెడ్డి, సూరారం నర్సింలు తదితరులు ఉన్నారు.

### ప్రణాళికలతోనే అభివృద్ధి సాధ్యం

**మెదక్, నవంబర్ 9, ప్రభాతవార్త:** మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి భీయయ్య అన్నారు. బుధవారం చిన్నశంకరంపేట పట్టణంలోని మండల సమాఖ్య భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. (సిఎల్‌ఎఫ్) క్లస్టర్ లెవల్ ఫెడరెషన్‌ద్వారా మహిళా సంఘాలు జీవనోపాధులపై విశ్లేషించి, ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. ప్రణాళికలను ఆచరణలో పెడితే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. కార్యక్రమంలో డిపిఎంలు కెన్నడీ, మోహన్, వెంకటేశం, మెర్సినా, సురేష్, డీఎంజీ నాగరాజు, సీసీ యశోద తదితరులు పాల్గోన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అదనపు గ్రామీణబివృద్ధి అధికారి భీమయ్య

### క్రీడాకారుని ఆర్థిక సహాయం అందచేత

**మెదక్,నవంబర్ 9, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట మండలం రుద్రారం గ్రామానికి చెందిన శ్రీకాంత్ ఇటీవల బెంగళూరులో నిర్వహించిన టీ20 క్రికెట్ టోర్నమెంట్లో హైదరాబాదు జట్టుకు ఆడాడు. ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న శ్రీకాంత్‌కు బిజెపి నేత, హైకోర్టు న్యాయవాది తాళ్లపల్లి రాజశేఖర్ ఆర్థిక సహాయం పంపగా భాజాపా మండల అధ్యక్షుడు పోగుల రాజు బుధవారం ఆయనకు అందించారు. భవిష్యత్తులో అన్ని విధాలుగా సహాయ పడతానని హామి ఇచ్చారు. కార్యక్రమంలో భాజాపా నాయకులు వనం నర్సింలు, మంగళి యాదగిరి, రుద్రారం ఉప సర్పంచి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు సురేష్‌గౌడ్, లక్ష్మణ్, ఓబిసి మోర్చ అధ్యక్షులు మూర్తి శంకర్, బిజెవైఎం ఉపాధ్యక్షుడు బాబు, బిజెవైఎం జిల్లా కోశాధికారి మధు, చింటు, నాని, మహేష్, పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

The General Public hereby informed that **MAVILLA NIRANJAN S/o. LAXMAIAH,** aged about 30 years, Occ. Pvt Emplo yee, R/o. H.No.1-40, Uppununthala (B.K) Thitumalapuram, Amrabad, Mahaboobnagar District, has approached the Shriram City Union Finance Ltd., Chandanagar Branch Hyderabad., by put his documents by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **MAVILLA NIRANJAN S/o. LAXMAIAH,** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open No.62/A, In Sy.No.58/1, 59, admeasuring area 100 Sq.Yds., Situated at Bandlaguda Village, Ramachandra puram Mandal, Under G.P., Bandlaguda, Medak District., and bounded by: **NORTH :** Plot No.62/B. **SOUTH :** Plot No.85. **EAST :** Road. **WEST :** Plot No.61.

**R. VENKATESHWAR RAO B.A., L.L.B.,**
Advocate, & Panel Advocate of SHRIRAM CUFL. 5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad – 72.
**Cell.:9391093566, 8519985749**
**Email Id: Venkateshwarraoadv@gmail.com**

## నిజాయితీ చాటుకున్న యువకుడు

**పుల్కల్, నవంబరు 9, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో రోడ్డుపై దొరికిన సెల్ ఫోన్ (రెడ్ మి స్మార్ట్ ఫోన్)ను బాధతులకు అందించి తననిజాయితీ చాటుకున్న సంఘటనకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... పుల్కల్ మండలానికి చెందిన బోయిని నర్సింలు ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో అదుపు తప్పి పడిపోగా తన జేబులో ఉన్న రెడ్ మి స్మార్ట్ ఫోన్ కింద పడిపోయింది. పడిపోయిన ఫోన్‌ను గమనించకుండా నర్సింలు తన దారిన వెళ్లిపో యాడు. చౌటకూరుకు చెందిన దాసరి ప్రేమ్‌కుమార్ అటుగుండా సంగారెడ్డికి ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో రోడ్డుపై పడి ఉన్న ఫోన్‌ను గమనించి ఫోన్‌లో నంబర్ల ఆదారంతో తిరిగి ఫోన్‌ను నిజాయితీగా అందించి అందరిచే శభాష్ అనిపించుకున్నాడు.

## కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

**సంగారెడ్డి, నవంబర్ 9, ప్రభాతవార్త:** పేదింట్లో ఆడపిల్ల పెళ్ళి భారం కాకూడదన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసిఆర్ కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి తెలిపారు. బుధవారం అమీన్‌పూర్ మండల రెవెన్యూ కార్యా లయంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు శాలువతో సన్మానించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలకు చెందిన 26మంది లబ్దిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి పంపిణి చేశారు. ఈ సమావేశంలో అమీన్‌పూర్ జడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, తహసీల్దార్ దశరథ్, ఆయా వార్డుల కౌన్సి లర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

### గుమ్మడిదలలో..



గుమ్మడిదలలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**గుమ్మడిదల, నవంబర్ 9, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 23 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా మంజూరైన 23 లక్షల రూపాయల విలువైన చెక్కులను బుధవారం సాయంత్రం పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ కుమార్ గౌడ్, ఎంపీడీవో చంద్రశేఖర్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### కందిలో 11న యునాని వైద్య శిబిరం

**కంది, నవంబరు 9, ప్రభాతవార్త:** ఈ నెల 11న మండల కేంద్రమైన కందిలో యునాని వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు క్యాంప్ ఇంచార్జి డాక్టర్ శ్యామ్ సుందర్ ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కందిలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోనిర్వహంచే యునాని మెడికల్ క్యాంకుకు నిజామియా టిబ్బి మెడికల్ కళాశాల, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. వైద్య శిబిరాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి డాక్టర్ శ్యామ్ సుందర్ ప్రసాద్ సూచించారు.

## విద్యుత్‌నగర్ కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయండి

**మాదాపూర్ డిసిపి శిల్పవలి**



విద్యుత్‌నగర్‌లో కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటుచేసిన మాదాపూర్ డిసిపి శిల్పవల్లి, పోలీస్ అధికారులు

**సంగారెడ్డి, నవంబర్ 9, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సి పాలిటీ పరిధిలోని విద్యుత్ నగర్ కాలనీని బుధవారం మాదాపూర్ డిసిపి శిల్పవల్లి స్థానిక అధికారులతో కలిసి సందర్శించారు. కాలనీలో దొంగతనాలు నివారణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని లచ్చిరాం నాయక్‌ను కోరారు. సీసీ కెమెరాలను ఏర్పాటుకు పోలీసుల ఆధ్వర్యంలో గతంలో తెల్లాపూర్ జరిగిన సమావేశంలో మున్సిపాలిటీ పరిధిలోని కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ చెప్పడం జరిగిందిని ఆమె గుర్తు చేశారు. విద్యుత్ నగర్ కాలనీలో ఉన్న కౌన్సిలర్లు సీసీ కెమెరా ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు.

### స్టోర్‌ను ప్రారంభించిన అసుస్

దేశవ్యాప్తంగా బ్రాండ్ యొక్క వాణిజ్యం మరింతగా విస్తరించడంలో భాగంగా తైవనీస్ సాంకేతిక సంస్థ అసుస్ ఇండియా నేడు తమ ప్రత్యేకమైన బ్రాండ్ స్టోర్‌ను తిరుపతిలో ప్రారంభించారు. ఈ స్టోర్‌లో కంపెనీ యొక్క ఎలక్ట్రానిక్స్ మరియు కంప్యూటర్ హార్డ్‌వేర్ అందుబాటులో ఉంటుంది. వీటిలో అసుస్ ప్రతిష్టాత్మక మైన ఉత్పత్తులు అయినటువంటి వివోబుక్, జెన్‌బుక్,జెన్‌బుక్-ఫ్లిప్, డెస్క్‌టాప్‌లు, రిపబ్లిక్ ఆఫ్ గేమర్స్ ల్యాప్‌టాప్స్ ప్రదర్శించనున్నారు. తిరుపతినగర నడిబొడ్డున ఈ నూతన ఎక్స్‌క్లూజివ్ ప్రీమియం స్టోర్ ఉంది.

# ప్రభుత్వ విద్యా సంస్థల్లో మెరుగైన విద్య : ఎమ్మెల్యే



పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**సంగారెడ్డి, నవంబరు 9, ప్రభాతవార్త:** ప్రభుత్వ విద్యా సంస్థల్లోనే విద్యార్థులు మెరుగైన విద్యను అందుకునే అవకాశం ఉంటుందని పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఘనాపూర్, నందిగామ, పోచారం, రుద్రారం గ్రామాల్లో 2కోట్ల 89లక్షల రూపాయల అంచనా వ్యయతంతో అభివృద్ధి పనుల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమంతో పాఠశాలలను బలోపేతం చేస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో ప్రభుత్వ నిధులతో పాటుసిఎస్ఆర్ నిధులతోఅభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు గుర్తు చేశారు. గ్రామాల అభివృద్ధికి ప్రణాళిక బద్దంగా నిధులను కేటాయిస్తున్నామన్నారు. ఘనాపూర్‌లో గ్లాండ్ ఫార్మ పరిశ్రమ సహకారంతో 2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవన నిర్మాణం చేయనున్నట్లు వివరించారు. గత ప్రభుత్వాల హయాంలో నిర్లక్షానికి గురైన గ్రామాలను ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేలా నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. మన ఊరు మన బడి కార్యక్రమం ద్వార నియోజకవర్గంలోని 55 పాఠశాలల్లో పనులు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు సుప్రజా వెంకట్‌రెడ్డి, సుష్మాశ్రీ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపిడిఓ బన్సీలాల్, టిఆర్ఎస్ నాయకులు దశరత్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, పాండు, ఆయా గ్రామాల సర్పంచులు కావ్య కాశిరెడ్డి, ఉమాపతి గోపాల్, సుమతి రామచందర్, జగన్, సుధీర్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు నీనా చంద్రశేఖ ర్‌రెడ్డి, రాజు నాగలక్ష్మి, లక్ష్మణ్, బిక్షపతి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# క్రీడల ప్రోత్సాహానికి ప్రభుత్వం చేయూత

## రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్‌లో ఎమ్మెల్యే మాణిక్‌రావు



రాష్ట్ర స్థాయి గురుకుల బాలికల క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**సంగారెడ్డి, నవంబరు 9, ప్రభాతవార్త:** క్రీడల ప్రోత్సాహానికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకారం, చేయుత అందిస్తోందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. బుధవారం జహీరాబాద్ సమీపంలోని రంజోల్ గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో రాష్ట్ర స్థాయి క్రీడలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్బంగా క్రీడాకారుల గౌరవ వందనం ఎమ్మెల్యే స్వీకరించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి క్రీడాకారులను టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సాహిస్తోందన్నారు. రాష్ట్రంలోని 3వందలకు పైగా గల గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి చేయడంతో పాటు క్రీడాకారులుగా విద్యార్థులు తమ ప్రతిభను చాటుకునేందుకు అవకాశాలు కల్పిస్తోందన్నారు. క్రీడల్లో గెలువు ఓటములు సహజమని పేర్కొన్నారు. పాఠశాలలో స్టేజి నిర్మాణానికి, ఇతర అవసరమైన పనులను పూర్తి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని ప్రిన్సిపాల్ విద్య విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే ప్రకటించారు. కార్యక్రమంలో గురుకుల పాఠశాలల ఓఎస్‌డి రెడ్డి, ఆర్‌సిఓ భీమయ్య, అడిషనల్ సెక్రటరీ పార్వతి దేవి, స్పోర్ట్స్ ఇంచార్జి రామ్ లక్ష్మణ్, కళ్హాశాల ప్రిన్సిపాల్ క్రిష్ణవేణి, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్లు అల్లాడి నర్సింలు, మంకాల్ సుభాష్, పట్టణ టిఆరఎసన అధ్యక్షులు ముహియోద్దిన్, కేతకి ఆలయ కమిటి చైర్మన్ నీలా వెంకటేశం, నాయకులు జి విజయ్‌కుమార్, వైద్యనాథ్, మున్సిపల్ కమీషనర్ సుభాష్‌రావు, రాష్ట్రంలోని ఆయా పాఠశాలల క్రీడాకారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### రంజోల్‌లో...

రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు జహీరాబాద్ ప్రాంతం నెలవైంది. జహీరాబాద్‌లో తొలి మారు రాష్ట్ర స్థాయి పోటీలు కొనసాగుతుండటంతో క్రీడాకారులు, యువత ఆనందోత్సవాలకు లోనయ్యారు. బుధవారం రంజోల్ గ్రామంలోని గురుకుల బాలికల పాఠశాలలో 8వ రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలను జహీరాబాద్ శాసన సభ్యులు కొనింటి మాణిక్‌రావు ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆయా జిల్లాల్లోని బాలికల గురుకుల పాఠశాలల క్రీడాకారులు చేరుకోవడంతో జహీరాబాద్ పట్టణం క్రీడాకారులతో అట్టహాసంగా మారింది. క్రీడా పోటీలను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించాల్సి ఉండగా మంత్రి పర్యటన రద్దు కావడంతో స్థానిక శాసన సభ్యులు మాణిక్‌రావు పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో క్రీడాకారులు, ఆయా బాలికల గురుకుల పాఠశాలల సిబ్బంది, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



రంజోల్‌లో ప్రారంభమైన రాష్ట్ర స్థాయి బాలికల క్రీడా పోటీల దృశ్యం



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న డిఎస్‌పి భీమ్‌రెడ్డి

## క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలి : డిఎస్‌పి

**సంగారెడ్డి, నవంబరు 9, ప్రభాతవార్త:** ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని చాటాలని పటాన్‌చెరువు డిఎస్‌పి భీమ్‌రెడ్డి సూచించారు. గీతం బిజినెస్ స్కూల్ ఆధ్వర్యంలో లక్ష్య పేరిట 3 రోజుల పాటు నిర్వహించనున్న అంతర్-కళాశాల క్రీడా పోటీలను బుధవారం డిఎస్‌పి క్రీడా జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. కబడ్డీ, ఫుట్ బాల్ క్రీడాకారులైన డిఎస్‌పి భీమ్‌రెడ్డి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. గీతమ్‌లో క్రీడామైదానం పెద్దగా ఉండటం క్రీడాకారుల అదృష్టమని, అవకాశాన్ని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. క్రీడలను మేనేజ్‌మెంట్ విద్యార్థులు సద్వినియోగంచేసుకుని తమలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని చాటుకోవాలని జీఎస్‌బీ డైరెక్టర్ ప్రొఫెసర్‌కరుణాకర్ బి సూచించారు. గీతం క్రీడా విభాగం డిప్యూటీ డైరెక్టర్ నారాయణరావు చౌదరి వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించారు. అంతకు ముందు క్రీడాకారులతో ప్రమాణం చేయించి క్రీడా జ్యోతి రిలే పరుగును ఎంబీఏ విద్యార్థి కౌశిక్ ఆరంబించారు. ఆయా జట్టలోని కెప్టెన్లు, క్రీడాకారులందరిని అతిథులకు పరిచయం చేశారు. పోటీల్లో భాగంగా టోపాజ్,-ఎమరాల్డ్ జట్లమధ్య క్రికెట్ పోటీని అథితులు లాంఛనంగా ప్రారంభించారు. కార్యక్రమంలో గీతం అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు, పటాన్‌చెరువు సిఐ ఎన్ వేణుగోపాల్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలి

**-న్యాయమూర్తి హనుమంతరావు**

**సంగారెడ్డి, నవంబరు 9, ప్రభాతవార్త:** భారత దేశంలో అమలవుతున్న చట్టాలు, రాజ్యాంగం, న్యాయ వ్యవస్థపై ప్రతి ఒక్కరికి కనీస అవగాహన ఉండాల్సిన అవసరం అవశ్యం అని న్యాయ సేవా సాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి జె హనుమంతరావు అన్నారు. బుధవారం న్యాయ సేవా దినోత్సవ వేడుకలను పురష్కరించుకుని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో పట్టపరమైన అవగాహన ద్వారా పౌరుల సాధికారత, వారికి చేరువ కావడం-దేశ వ్యాప్త ప్రచారం అనే అంశంపై విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. బాలలు, చట్టపరమైన భద్రతల గురించి జిల్లా న్యాయమూర్తి హనుమంతరావు వివరించారు. పైసా ఖర్చు లేకుండా న్యాయ సేవా సాధికార సంస్థను ఆశ్రయిస్తే రాజీకుదురుస్తుందన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఆఫ్‌ఆర్కిటెక్చర్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్ సునీల్‌కుమార్ న్యాయమూర్తి హనుమంతరావును ఆహ్వానించగా స్కూల్ ఆఫ్ ఫార్మశీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జీఎస్ కుమార్ వందన సమర్పణ చేశారు.



రెడ్డిపల్లిలో సైబర్ నేరగాళ్లపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్న దృశ్యం

## రెడ్డిపల్లిలో సైబర్ నేరగాళ్లపై అవగాహన సదస్సు

**అల్లాదుర్గం, నవంబర్ 9, ప్రభాతవార్త:** అల్లాదుర్గం మండలం రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం నాడు మహిళా సంఘాల సభ్యులకు సైబర్ నేరగాళ్ల వలలో పడకుండా తగుజాగ్రత్తగా ఉండాలని మెదక్ జిల్లా విడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి అజయ్ కుమార్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రతి ఒక్క బ్యాంక్ ఖాతాదారులకు వివిధ రకాల జీవితభీమా సౌకర్యాలపై వివరించారు. మహిళ సంఘాల సభ్యులు నేరగాళ్ల వలలో పడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. విడ్స్ స్వచ్ఛంద సంస్థ ఆర్థిక, అక్షర్యాసత కేంద్రం ఆధ్వర్యంలో సైబర్ నేరాలు, ఓటిపి, ఏటియం పాస్‌వార్డులు, పిన్‌నెంబర్లు, ఎక్స్‌ఫైర్‌డేట్లు ఎప్పుడు ఎవరితో చేప్పకూడదన్నారు. ఆన్‌లైన్ మోసాలకు ప్రలోభాలపాట్ల జాగ్రత్తగా ఉండాలని తెలియజేశారు. అవాంచిత లింక్‌లను క్లిక్ చేయకుడదని, అనవసరపు ఎపిపి రుణాలు తీసుకోకుదని తెలిపారు. ఆర్థిక మోసాలకు గురైనప్పుడు 1930 నెంబర్‌కు, 100కు డయల్ చేసి తెలియజెస్తే మన డబ్బులు తిరిగివచ్చే అవకాశం ఉందన్నారు. ఆర్థికంగా అభివృద్ధి చందదానికి సూచనలు చేస్తూ, పొదుపు, బడ్జెట్ ప్లానింగ్ డబ్బు వృధాచేయకూడదని అవగాహన కల్పిస్తూ, బ్యాంక్‌లలో ఉన్నటువంటి పథకాలైన పీఎంఎస్‌బివై, పీఎంజెజెవై, ఏపీవై, ఆర్‌యుపిఏవై, ఏటియం కార్డు, సుకన్య సంవృద్ధి యోజన, ఈ-శ్రామ్ వంటి చాలతక్కువ డబ్బులతో ఇన్స్‌రెన్స్‌ల అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఎఫ్ఎల్ కౌన్సిలర్లు ఎం అజయ్‌కుమార్, కె మహేశ్వర్ గౌడ్, సిసి బాబురావు, శివకుమార్, మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నాణ్యతలో రాజీ పడొద్దు

**రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 9, ప్రభాతవార్త:** రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు తప్పకుండా పాటించాలని ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడొద్దని రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ అన్నారు. బుధవారం సంగారెడ్డి పట్టణంలోని 6, 25 వార్డులో 18 లక్షల నిధులతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రారంభించిన రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ వార్డులో ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించుకోవాలని సీఎం కేసీఆర్ సంగారెడ్డి మున్సిపాలిటీకి 50 కోట్లు నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సోహిల్, తెరాస నాయకులు బొంగులరవి, విజేందర్‌రెడ్డి, కౌన్సిలర్ సాబేర్, జవిద్, అలీ, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, అజ్జు, మసూద్, తెరాస పార్టీ వార్డు ప్రజలు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న చింత ప్రభాకర్



మిర్జాపూర్ పిహెచ్‌సిని తనిఖీ చేస్తున్న డిప్యూటీ డిఎంహెచ్‌ఓ

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-డిప్యూటీ డిఎంహెచ్‌ఓ డాక్టర్ శంకర్**

**న్యాల్‌కల్, నవంబరు 9, ప్రభాతవార్త:** మండలంలోని మిర్జాపూర్ (బి) గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ శంకర్ పరిశీలించారు. ఆస్పత్రికి లోని రికార్డులను పరిశీలించి ఆస్పత్రి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు, సిబ్బంది మర్యాదగా మాట్లాడాలని సూచించారు. ప్రజల ఆరోగ్యానికై చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో సిహెచ్‌ఓ రవికుమార్, రమణ, ఆస్పత్రి సూపర్‌వైజర్లు శామల, మల్కాపురం మల్లికార్జున్, దేవి తదితరులు ఉన్నారు.

### ఇర్‌పల్లిలో విద్యార్థులకు టీకాలు

**నాగల్‌గిద్ద, నవంబరు 9, ప్రభాతవార్త:** మండలంలోని ఇరక్‌పల్లిలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం ధనుర్వాతం, కంఠస్పరివాదుల నుంచి రక్షణ కల్పించేందుకు ఆస్పత్రి సిబ్బంది టీకాలు వేశారు. 10 నుంచి 16 సంవత్సరాల విద్యార్థులు విధిగా టీకాలు వేసుకోవాలని ఆస్పత్రి బాధ్యులు వివరించారు. ఏఎన్ఎం లక్ష్మి, ఆశ వర్కర్ కవిత, గౌతమ్ సిద్దు, ఉపాధ్యాయులు సంతోష్, రామకృష్ణ, అంగన్‌వాడి ఆయమ్మ తదితరులు పాల్గొన్నారు.

### ఎల్లయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే



చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి దృశ్యం

**సంగారెడ్డి, నవంబరు 9, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురై అవస్థలు పడుతున్న ఎల్లయ్యను పటాన్‌చెరువు శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పరామర్శించి వైద్య చికిత్సల కొరకు తన వంతుగా 50వేల రూపాయల చెక్కును అందచేశారు. మండలంలోని పోచారం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఎల్లయ్య అనారోగ్యంతో అవస్థలు పడుతున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి పోచారం గ్రామంలోని ఎల్లయ్య ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే బాధితుడిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడగితెలుసుకోవడంతో పాటు 50వేల రూపాయల చెక్కును అందచేశారు.

### నేటి నుంచి మనూర్‌లో దర్గా ఉత్సవాలు



మనూర్‌లో ఉత్సవాలకు ముస్తాబైన దర్గా

**మనూర్, నవంబరు 9, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్‌లో ఈ నెల 10వ తారీఖు నుంచి దర్గా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటి బాధ్యులు తగు ఏర్పాట్లు పూర్తి చేశారు. దర్గాను, దర్గా పరిసరాల్లోని బొమ్మలను అందంగా ముస్తాబు చేశారు. ఈ నెల 10న దర్గాకు గంథాల ఊరేగింపు, 11న దీపారాధన, కవాలి, కార్యక్రమాలు ఉంటాయన్నారు. గ్రామస్థులతో పాటు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకునే అవకాశం ఉండటంతో దర్గా పరిసరాల్లో తగు ఏర్పాట్లు పూర్తి చేశారు.

## 14న స్థలం బహిరంగ వేలం జిల్లా కలెక్టర్ నిఖిల

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :** వికారాబాద్ మండలంలోని గంగారాం,ఆలంపల్లిలో గల ఆహ్లాదకర పరిసర ప్రాంతాలలో ఎటువంటి చి క్కులు లేని ఓపెన్ ల్యాండ్‌ను మీ సొంతం చేసుకు నేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ స్వగృ హ ఆధ్వర్యంలో ఈ నెల 14న ఉదయం 11 గంట లకు నిర్వహించనున్న బహిరంగ వేలం పాటలో పాల్గొని స్థలం తమ సొంతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నిఖిల తెలియజేశారు.ఈ సందర్భంగా కలెక్ట ర్ నిఖిల మాట్లాడుతూ..వికారాబాద్ మండలం గం గారంలో గల 3.5 ఎకరాల స్థలం వికారాబాద్ పట్టణ నుండి ద్యాచారంకు వెళ్లే మార్గంలో 475 మీటర్ల దూరంలో ఉంటుందని, స్థానిక ఎమ్మెల్యే స్టే షన్ మరియు బస్సు స్టేషన్ నుండి 3.2 కిలోమీ టర్ల దూరంలో ఉంటుందన్నారు.సాప్ కళాశాల నుండి 1.1 కిలోమీటర్ల దూరంలో కోర్టు కాంప్లెక్స్ పక్కన వికారాబాద్ పట్టణానికి చాలా దగ్గరగా ఆహ్లాదకర వాతావరణంలో ఉంటుందని తెలిపారు. అలాగే ఆలంపల్లిలో గల 15 ఎకరాల స్థలం కూడా చాలా ఆహ్లాదకర వాతావరణంలో ఎలాంటి చిక్కు లు లేని స్థలం వికారాబాద్ పట్టణంలోని రైల్వే స్టేషన్ బస్సు స్టేషన్ నుండి 7.6 కిలోమీటర్ల దూ రంలో ,అనంతగిరి గట్టుకు 600మీటర్ల దూరంలో ప్రశాంతమైన చక్కని వాతావరణంలో ఉంటుం దని అన్నారు. వికారాబాద్ మండలం గంగారం గ్రామంలో 3.5 స్థలానికి, ఆలంపల్లిలో గల 15 ఎకరాల స్థలానికి భౌతిక వేలం కొరకు ప్రీ బిడ్డింగ్ సమావేశం ఈ నెల 11న స్థానిక ఆర్‌డిఓ కార్యాల యంలో నిర్వ హించడం జరుగుతుందన్నారు.ఆసక్తి గలవారు ఇట్టి సమావేశంలో పాల్గొని పూర్తి వివరాలు సేకరించుకోవచ్చు అన్నారు.వేలం పాటలో పాల్గొనడానికి ధారావత్తు సొమ్ము రూ.10వేలు డిడి రూపంలో జిలా కలెక్టర్,వికారాబాద్ పేరున ఈనెల 13 వరకు అందజేయాలని సూచించారు.ఈ నెల 14న వికారాబాద్ ఆర్డిఓ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు బహి రంగ వేలం నిర్వహించడం జరు గుతుందన్నారు. ఎకరానికి కనిష్ట ధర 55 లక్షలుగా నిర్ధారించినట్లు తెలియజేశారు.ఇతర వివరాలకు 7993455775,9908143341,9000547566లకు సంప్రదించాలని అదే విధంగా జిల్లా వెబ్ సైట్‌లో పూర్తి సమాచారం అందుబాటులో ఉంటుందన్నారు.

### విజయవంతంగా అమ్మోనియా ఎనర్జీ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్ మిషన్

అమ్మోనియా ఎనర్జీ ఇంప్రూవ్‌మెంట్ ప్రాజెక్ట్‌ని విజయవంతంగా అమలు చేస్తున్నట్లు మంగళూరు కెమికల్స్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ టీఎం మురళీదరన్ తెలిపారు. అడ్వెంట్జ్ గ్రూప్ కంపెనీ అయిన జువారీ ఆగ్రో కెమికల్స్ లిమిటెడ్ అనుబంధ సంస్థ మంగళూరు కెమికల్స్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్ అన్నారు. 50 ఏళ్లకుపైగా చరిత్ర కలిగిన ఎంసిఎఫ్ ఆధునిక ప్లాంట్లతో సమానంగా ఇంధన సామర్థ్యాన్ని సాధించిందన్నారు.

## బాలల హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు

**పెద్దేముల్, నవంబరు 9, ప్రభాతవార్త:** బాలల వ్యక్తిగత జీవించే హక్కులకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ మహేష్ హెచ్చరించారు. బుదవారం పెద్దేముల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన చైల్డ్‌లైన్ మండల అడ్వైజరీ బోర్డు సమావేశానికి తహసిల్దార్ మహేష్ చైర్మెన్‌గా వ్యవహరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మహేష్, యంపిపి అనురాధ, జడ్‌పిటిసి దారాసింగ్, యంపిడిఓ లక్ష్మప్ప, పిహెచ్‌సి డాక్టర్ నిషిత,ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సర్పంచ్ అధ్యక్షతన రెండు నెలల కొకసారి బాలల పరిరక్షణ కమిటి సమావేశం తప్పనిసరి నిర్వహించాలని అన్నారు. బడిబయట ఉన్న పిల్లలను బడిలో చేర్పించే భాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని అన్నారు.బాల్య వివాహాలను రూపుమాపేందుకు ప్రతిఒక్కరు కృషిచేయాలని అన్నారు. లైంగిక దాడులకు, ఈవ్ టీజింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అడ్కిచెర్ల, పాషపూర్ గ్రామాలకు సరియైన సమయానికి బస్సులు నడపకపోవడం వల్ల విద్యార్థులు బడికి రావడంలేదని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. అంతేగాకుండా పెద్దేముల్ బిసి హస్టల్‌కు మిషన్ భగిరథ నీరు రావడంలేదని, దీంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడంలేదని వార్డెన్ సంగమేశ్వర్ విన్నవించారు. యంపిఓ సుష్మ, ఏపిఓ లక్ష్మి, కేజిబివి ప్రిన్సిపాల్ రాజేశ్వరీ, గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు రవి, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ నర్సిములు గౌడ్ పాల్గొన్నారు.